## వార్తాప్రభ - పంచాంగం

**19-7-2024 శుక్రవారం**

శ్రీ క్రోధి నామ సంవత్సరం, దక్షిణాయనం, వర్షఋతువు, జ్యేష్ఠమాసం, కృష్ణపక్షం. ఆషాఢమాసం, శుక్లపక్షం

తిథి : త్రయోదశి రా.7.42 వరకు

నక్షత్రం : మూల రా.2.25 వరకు

వర్జ్యం : ప.11.15 నుండి 12.49 వరకు రా.1.21 నుండి 2.55 వరకు

దుర్ముహూర్తం : ప.8.16 నుండి 9.08 వరకు మ.12.35-1.27 వరకు

రాహుకాలం : ప.10.32 - 12.09 వరకు

మంచి సమయం : ప. 9.50 నుండి 10.40 వరకు

సూర్యోదయం : 5.40కి

సూర్యాస్తమయం : 6.38కి




వార్తాప్రభ తెలుగు దినపత్రిక

రోజుకు రూ.300/- మాత్రమే

మినిమం 1X6 నెలకు : రూ.1999/-

జూలై 1 నుంచి శుభారంభం

క్లాసిఫైడ్స్

మరిన్ని వివరాలకు :

9347993188, 9666568661

- అమ్మకం
- అద్దెకు
- కంప్యూటర్
- ఫర్నీచర్స్
- స్థలం
- ఆటోమొబైల్స్
- కావలెను
- సర్వీసు


## వార్తాప్రభ - రాశిఫలాలు




12 రాశుల వారు ఎలాంటి పరిహారాలు పాటించాలనే ఆసక్తికరమైన విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం...

**మేష రాశి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు సుదీర్ఘ పోరాటం తర్వాత, కష్టాల నుండి విముక్తి పొందుతారు. చాలా రంగాల్లో అదృష్టం మీకు కలిసొస్తుంది. మీరు పార్ట్‌టైమ్ వ్యాపారం చేయాలనే ఆలోచనలో ఉంటే, దానికి కూడా సమయం సులువుగా దొరుకుతుంది.

**వృషభ రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు కుటుంబ జీవితంలో సంతోషంగా గడుపుతారు. మీ ఇంట్లో కొన్ని శుభకార్యాలు జరగొచ్చు. కుటుంబ సభ్యులందరూ ఇందులో ఉత్సాహంగా పాల్గొంటారు.

**మిధున రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారికి ఈరోజు చాలా ప్రత్యేకంగా ఉంటుంది. చాలా విషయాల్లో సానుకూల వాతావరణం ఉంటుంది. మీ పనుల్లో ఎదురయ్యే అడ్డంకులన్నీ తొలగిపోతాయి. మీరు చేసే పనుల్లో నైపుణ్యాన్ని ప్రదర్శించే అవకాశం ఉంటుంది.

**కర్కాటక రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు తోబుట్టువుల భవిష్యత్తు గురించి ఆందోళన చెందుతారు. అయితే మీ తండ్రి సలహాతో మీరు ఈ సమస్య నుండి బయటపడతారు. ఈరోజు మీరు కుటుంబ సభ్యులతో కొద్ది దూరం వెళ్లవలసి వస్తే, తప్పకుండా వెళ్లండి.

**సింహ రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు వ్యాపారులు చాలా జాగ్రత్తగా ఉండాలి. మీ కష్టానికి తగిన ఫలితాలు రాకపోవచ్చు. ముందుగా మీ పెండింగ్ పనులు పూర్తి చేయాల్సి ఉంటుంది. ఆర్థిక పరంగా మిశ్రమ ఫలితాలొస్తాయి.

**కన్య రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారికి ఈరోజు రవి యోగం ప్రభావంతో శుభప్రదంగా ఉంటుంది. కెరీర్ పరంగా ఈరోజు సులభంగా విజయాలు సాధిస్తారు. ఈరోజు ఏదైనా కొత్త ఆస్తి లేదా కారును కొనే అవకాశం ఉంది.

**తులా రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారికి ఈరోజు బ్రహ్మయోగం ప్రభావంతో ప్రత్యేక ప్రయోజనాలు కలగనున్నాయి. మీ వైవాహిక జీవితంలో సంతోషంగా ఉంటుంది. ఈరోజు మీరు ఉదయాన్నే కొన్ని శుభవార్తలను వింటారు.

**వృశ్చిక రాశి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు కొన్ని శుభవార్తలు వింటారు. ఈరోజు మీరు కొంత దూరం ప్రయాణం చేయాల్సి రావొచ్చు. మరోవైపు ఏదైనా పాత వివాదం నడుస్తుంటే, ఈరోజు మీరు దాని నుండి విముక్తి పొందుతారు.

**ధనస్సు రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారికి ఈరోజు చాలా సందర్భాల్లో కష్టంగా ఉంటుంది. కొన్ని కారణాల వల్ల వ్యాపారంలో వైఫల్యాలు ఉండొచ్చు. కానీ భయపడవద్దు. ఈరోజు మీ వద్ద ఏదైనా పెండింగ్ డబ్బు ఉంటే, మీరు దానిని పొందొచ్చు.

**మకర రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు సామాజిక, మతపరమైన కార్యక్రమాల్లో పాల్గొంటారు. సమాజంలో మీ గౌరవం పెరుగుతుంది. మీరు ఏదైనా ఆస్తిని కొనాలని లేదా విక్రయించాలని అనుకుంటే, ఈరోజు దానికి అనుకూలంగా ఉంటుంది.

**కుంభ రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారికి ఈరోజు మిశ్రమ ఫలితాలొస్తాయి. విదేశాల నుండి వ్యాపారం చేసే వ్యక్తులు ఈరోజు కొన్ని శుభవార్తలను వినొచ్చు. మీ పిల్లల వివాహ ప్రణాళికలు ఈరోజు బలపడతాయి. ఆధ్యాత్మికతపై మీ ఆసక్తి పెరుగుతుంది.

**మీన రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారిలో ఉద్యోగులు, వ్యాపారులు రహస్య శత్రువుల పట్ల జాగ్రత్తగా ఉండాలి. ఎందుకంటే వారు ఈరోజు మీకు హాని కలిగించడానికి ప్రయత్నిస్తారు. ఈరోజు ఎవరైనా డబ్బు అప్పుగా ఇచ్చినట్లయితే, దాన్ని తిరిగి పొందడం కష్టంగా ఉంటుంది.

## పాడి రైతుల సంక్షేమాన్ని కొనసాగిస్తున్నాం

- కృష్ణ మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని వెల్లడి





**పెడన,జూలై 18 (వార్తాప్రభ) :** జిల్లాలో పాడి రైతుల సంక్షేమాన్ని విజయవంతంగా కొనసాగిస్తున్నామని కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ వెల్లడించారు. పాడి రైతు సంక్షేమం మన మతం– అలు పెరగని సేవ మన అభిమతం అనే కార్యక్రమంలో భాగంగా పెడన మండల పరిధి లోని రామానుజ వత్తర్లపల్లి నడుపూరు పాల ఉత్పత్తి దారుల పరస్పర సహాయక సహకార సంఘములను చలసాని గురువారం సందర్శించారు.ఈ సందర్భంగా పాల ఉత్పత్తి దారుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు.రైతులకు మేలైన యాజమాన్య పద్ధతులు మెరుగైన పశుపోషణ కు సంబంధించి పలు సూచనలు చేశారు. ఆయన మరిన్ని విషయాలు చెబుతూ పాల ఉత్పత్తి దారులపురోభివృద్ధికి కృష్ణా మిల్క్ యూనియన్ అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టిందని తెలిపారు.వారికోసం ప్రతి నాలుగు మాసములకు 10 శాతం చొప్పున ధర వ్యత్యాసం(బోనస్) పంపిణీ చేయడం జరుగుతున్నదన్నారు. క్షీర బంధు కళ్యాణమస్తు ప్రతిభ వంటి పథకాలతో పాటు పశువులకు ఉచితంగా వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడంతో పాటు జలగ ముందు అందిస్తున్నామని వివరించారు. అలాగే రాయితీ పై 20 శాతం ప్రోటీన్ కలిగిన పశుదాణా పశువులకు మేలుజాతి కృత్రిమ గర్భోత్పత్తి సేవలు రూ.50 లకే చేయడం జరుగుతుందన్నారు అని. ఈ కార్యక్రమంలో జిల్లా యూనియన్ పాలక వర్గ సభ్యులు పెడన జడ్పిటిసి అర్జా వెంకట నగేష్ గుడ్లవల్లేరు పాల శీతలీకరణ కేంద్రం మేనేజర్ తోట సత్యనారాయణ సంఘాల అధ్యక్షులు లు మోతుకూరి వెంకటేశ్వరరావు ఆత్మూరి రత్నమోహన్ రావు మాజీ సంఘ అధ్యక్షులు చీరల కృష్ణంరాజు రావి ప్రసాద్ సూపర్ వైజర్ పేయ్యేటి బసవ రాజ కుమార్ సంఘ వేతన కార్యదర్శులు మట్టా శ్రీనివాసరావు పువ్వుల కృష్ణ పాల ఉత్పత్తిదారులు పాల్గొన్నారు.

## సభ్యత్వ నమోదులో అగ్రస్థానంలో నిలపాలి : ఎమ్మెల్యే పంతం నానాజీ



**కాకినాడ రూరల్,జూలై 18 (వార్తాప్రభ) :** జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం నమోదులో కాకినాడ రూరల్ నియోజకవర్గంను అగ్రస్థానంలో నిలపాలని ఎమ్మెల్యే పంతం వెంకటేశ్వరరావు (నానాజీ) పార్టీ శ్రేణులకు సూచించారు. జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చిన 4వ విడత క్రియా శీలక సభ్యత్వ నమోదు మహా యజ్ఞ కార్యక్రమాన్ని వాలంటీర్లతో కలిసి గొడారి గుంటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు ఎమ్మెల్యే పంతం నానాజీ ప్రారంభించారు. అనంతరం పాత్రికేయులతో మాట్లాడుతూ సభ్యత్వ నమోదులో ఈసారి కాకినాడ రూరల్ నియోజకవర్గాన్ని అగ్ర స్థానంలో నిలపాలని క్రియ వాలంటీర్లకు సూచించారు. సభ్యత్వం ద్వారా కలిగే ప్రయోజనాల గురించి వివరించారు.నియోజకవర్గంలోని ప్రతి జనసైనికుడు,వీర మహిళా సభ్యత్వ నమోదు చేసుకుని బీమా సదుపాయం పొందాలని చెప్పారు. సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఏవైనా ఇబ్బందులు ఉంటే హెల్ప్ లైన్ లేదా కాకినాడ రూరల్ ఎమ్మెల్యే కార్యాలయ సిబ్బందిని సంప్రదించాలని సూచించారు. జనసేన పార్టీ అధినేత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చేస్తున్న పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు అవ్వాలని నియోజకవర్గ ప్రజలకు పంతం నానాజీ కోరారు.

## సత్తెనపల్లి లో ఎస్.వి.రంగారావు కి ఘన నివాళి



**సత్తెనపల్లి,జూలై 18 (వార్తాప్రభ) :** ఎస్వీ రంగారావు 49వ వర్ధంతి సందర్భంగా సత్తనపల్లి పట్టణంలోని ఎన్టీఆర్ కళాక్షేత్రం వద్ద ఉన్న ఆయన విగ్రహానికి సత్తెనపల్లి శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ తనయులు గుంటూరు కార్పొరేషన్ మాజీ మేయర్ కన్నా నాగరాజు ముఖ్య అతిథిగా విచ్చేసి ఎస్వీ రంగారావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. విశ్వ నట చక్రవర్తి ఎస్వీ రంగారావు కళాపీఠం వ్యవస్థాపక అధ్యక్షులు బుడగాల సుబ్బారావు ఆధ్వర్యంలో వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జి శ్రీధర్, మహిళా టిడిపి నాయకురాలు తోట అంబిక, ఏ టి యు సి జిల్లా ఉపాధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు, ప్రముఖ న్యాయవాదులు కె.వి భాస్కర్ రెడ్డి. పి వెంకట కోటయ్య. కూరపాటి విజయ శంకర్, పెద్దింటి వెంకటేశ్వర్లు, దోబగుంట్ల జానకి రామారావు, టిడిపి జిల్లా అధికార ప్రతినిధులు దివ్వెల శ్రీనివాసరావు, డాక్టర్ వీ.కే . రావ పెండ్యాల మల్లయ్య, సుధాకర్, అప్పాపురపు నరేంద్ర, పి విజయ, అంచుల నరసింహారావు. తోట ఏడుకొండలు. కళాకారులు వి చెన్నకేశవరావు. ఆదం తదితరులు పాల్గొన్నారు.

## సంతానలేమి పట్ల ప్రజల్లో అవగాహనా పెరగాలి

- ఫెర్టీ9 ఫెర్టిలిటీ సెంటర్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్. జ్యోతి సి. బుడి
- టుగెదర్ ఇన్ ఐవీఎఫ్ ప్రచార లోగో ఆవిష్కరణ



**హైదరాబాద్,జూలై 18 (వార్తాప్రభ) :** సంతానలేమి పట్ల ప్రజల్లో అవగాహనా పెరగాల్సిన అవసరం ఉందని ఫెర్టీ9 ఫెర్టిలిటీ సెంటర్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్. జ్యోతి సి. బుడి అన్నారు. సంతానలేమిని ఎదుర్కొంటున్న వారి పట్ల అవగాహన పెంపొందించడానికి, మద్దతును పెంపొందించడానికి మా నిబద్ధతను సూచిస్తుందని చెప్పారు. హైదరాబాద్ ఫెర్టీ 9 ప్రపంచ ఐవిఎఫ్ దినోత్సవం కోసం ప్రత్యేక అవగాహన ప్రచారాన్ని ప్రారంభించింది. ఈ సందర్భంగా బుధవారం హైదరాబాద్ ప్రెస్ క్లబ్ లో "టుగెదర్ ఇన్ ఐవీఎఫ్" ప్రచార లోగోను ఆవిష్కరించారు. 2024 ప్రపంచ ఐవిఎఫ్ దినోత్సవం సందర్భంగా ఫెర్టీ9 ఫెర్టిలిటీ సెంటర్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్. జ్యోతి సి. బుడి మీడియానుద్దేశించి ప్రసంగించారు. ఈ చర్చ ఫెర్టీ 9 ప్రారంభించిన అవగాహన ప్రచారం, ప్రచారం యొక్క లక్ష్యాలు, వంధ్యత్వం, ఐవిఎఫ్ చికిత్సలను గుర్తించడం యొక్క ప్రాముఖ్యత. అనంతరం టుగెదర్ ఇన్ ఐవీఎఫ్ ప్రచారం యొక్క అధికారిక లోగోను ప్రదర్శించారు. ఈ సందర్భంగా డాక్టర్ జ్యోతి మాట్లాడుతూ వీధి నాటకాలు, ఇతర కార్యకలాపాల ద్వారా వంధ్యత్వం ఐవిఎఫ్ చికిత్సల గురించి ప్రజలకు అవగాహన కల్పించడానికి విస్తృత స్థాయి అవగాహన ప్రచారాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. వీధి నాటకాలు, ఇతర ఆకర్షణీయమైన కార్యకలాపాల ద్వారా వంధ్యత్వం ఐవిఎఫ్ చికిత్సల గురించి ప్రజలకు అవగాహన కల్పించడం తమ లక్ష్యమన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో వంధ్యత్వంతో బాధపడుతున్న వారికి 'మ్యూజిక్ ఆఫ్ హోప్' పేరుతో ఫెర్టీ9 ట్యూన్ను పరిచయం చేస్తున్నామన్నారు. ముఖ్యంగా సంతానోత్పత్తి చికిత్సలు చేయించుకుంటున్న జంటలకు ఆశ కల్పించేలా సంగీత భాగాన్ని కంపోజ్ చేసారు. టుగెదర్ ఇన్ ఐవీఎఫ్ ప్రచారం ఆంధ్ర ప్రదేశ్ , తెలంగాణా అంతటా నిమగ్నమైన వీధి నాటకాల ద్వారా సంతానలేమి మరియు ఐవీఎఫ్ చికిత్సల గురించి అవగాహన పెంచడానికి రూపొందించబడిందన్నారు. భారతదేశంలో, దాదాపు 28 మిలియన్ల జంటలు సంతానోత్పత్తి సమస్యలను ఎదుర్కొంటున్నారని, నిశ్చల జీవనశైలి, పెరుగుతున్న ఒత్తిడి స్థాయిలు, ఊబకాయం, ఇతర వైద్య పరిస్థితులు వంటి కారణాల వల్ల ఈ సంఖ్య పెరుగుతోందన్నారు. భారతదేశంలోని అనేక ప్రాంతాలలో వంధ్యత్వం అనేది ఒక నీడ అంశంగా మిగిలిపోయిందని, ఈ ప్రచారం ప్రజల అవగాహనను మార్చడం ఐవీఎఫ్ ని మరింత అందుబాటులోకి తీసుకురావడం, అర్థం చేసుకోవడం లక్ష్యంగా పెట్టుకుందన్నారు.

**ధర్మి థియేటర్ అకాడమీతో భాగస్వామ్యం..** ఫెర్టీ9 ఆంధ్ర ప్రదేశ్ తెలంగాణా అంతటా 16 ప్రదేశాలలో వీధి నాటకాలను నిర్వహించడానికి ధర్మి థియేటర్ అకాడమీతో భాగస్వామ్యం కలిగి ఉంది. రోహిత్ రాజ్ ఆకుల దర్శకత్వం వహించిన ఈ నాటకాలు, వంధ్యత్వంపై వెలుగునిచ్చేందుకు, ఐవిఎఫ్ తో సంబంధం ఉన్న కళంకాన్ని తొలగించడానికి నిజ జీవిత పరిస్థితులను వర్ణిస్తాయి.

**ఫెర్టీ9 ట్యూన్ని ప్రారంభిస్తోంది :** ఫెర్టీ9 'మ్యూజిక్ ఆఫ్ హోప్'ని పరిచయం చేయడానికి ఉత్సాహంగా ఉంది, ఇది మా యాజమాన్యంలోని ఐ పి మా ప్రచార థీమ్గా ఉపయోగపడుతుంది, ఇది సంతానోత్పత్తి చికిత్సలు చేయించుకుంటున్న జంటలకు ఆశ, మద్దతు సూచిస్తుంది. వంధ్యత్వంతో పోరాడుతున్న అనేక జంటల జీవితాలపై గణనీయమైన ప్రభావాన్ని చూపగలము. ఈ ప్రయాణంలో అవగాహనను వ్యాప్తి చేయడానికి, కళంకాన్ని తొలగించడానికి, ఒకరికొకరు మద్దతు ఇవ్వడానికి చేయి చేయి కలుపుదామన్నారు. మిస్టర్ రోహిత్ మాట్లాడుతూ భాగస్వామ్యం, భావన, లక్ష్యాలు ఈ వినూత్న ప్రచారంలో ఫెర్టీ9 ఫెర్టిలిటీ సెంటర్తో సహకరించడం గురించి మాట్లాడండి, వంధ్యత్వానికి సంబంధించిన క్లిష్టమైన సంభాషణలను తెరపైకి తీసుకురావడానికి వీధి థియేటర్ యొక్క శక్తిని నొక్కి చెబుతుంది. ధార్మి థియేటర్ అకాడమీ ద్వారా సంభావితమై దర్శకత్వం వహించిన వీధి నాటకాలు, వంధ్యత్వంతో పోరాడుతున్న జంటలు ఎదుర్కొంటున్న నిజ జీవిత పరిస్థితులను వర్ణిస్తాయి. ఈ ప్రదర్శనలు ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు అవగాహన కల్పించడానికి , తెలియజేయడానికి రూపొందించబడ్డాయి. వీధి థియేటర్ యొక్క శక్తిని హైలైట్ చేయండి, ప్రచారం సమాచార అంతరాన్ని తగ్గించడం. ప్రేక్షకుల హృదయాలను తాకడం, ఐవీఎఫ్ భావనను మరింత అందుబాటులోకి తీసుకురావడం, అర్థం చేసుకోవడం లక్ష్యంగా పెట్టుకుంది. సరైన సంతానోత్పత్తి చికిత్సలను చర్చించడానికి, కోరుకోవడానికి జంటలు, కుటుంబాలకు మరింత సహాయక వాతావరణాన్ని పెంపొందించడం లక్ష్యం.

## మస్తాన్ స్వామి దర్గా కొండపై మృతదేహం కలకలం



**గిద్దలూరు, జూలై 18 (వార్తాప్రభ) :** ప్రకాశం జిల్లా, కంభం పట్టణంలోని మస్తాన్ స్వామి దర్గా కొండపై బుధవారం మృతదేహం కలకలం రేపింది. మృతుడు బాపట్ల జిల్లా మార్టూరు కు చెందిన సురేష్ గా పోలీసులు గుర్తించారు. సురేష్ కంభం రైల్వే స్టేషన్ లో గ్యాంగ్ మెన్ గా విధులు నిర్వహిస్తున్నాడు. నెలరోజుల క్రితం ఇంటి నుంచి బయటకు వచ్చిన సురేష్ అదృశ్యమయ్యాడు. కుటుంబ సభ్యులు సురేష్ కోసం వెతికి పోలీసులను ఆశ్రయించారు. నెలరోజుల తర్వాత సురేష్ శవమై తేలాడు. పూర్తి వివరాలు పోలీసుల దర్యాప్తులో తెలియాల్సి ఉంది.

## అర్హత అవగాహన కలిగిన అధ్యాపకులతో బోధించండి: శ్రీనగర్ బాలికోన్నత పాఠశాల విద్యార్థినులు





**కాకినాడ,జూలై 18 (వార్తాప్రభ) :** అర్హులైన అధ్యాపకులచే తమకు పాఠాలు బోధించాలని స్థానిక శ్రీనగర్ బాలికోన్నత పాఠశాల విద్యార్థినులు జిల్లా విద్యాశాఖ అధికారులను వేడుకొంటున్నారు. విద్యా సంవత్సరం ప్రారంభమై రెండు నెలలు పూర్తి అయినా కనీసం ఒక్క పాఠ్యాంశం పూర్తి కాలేదని, దీంతో తాము ఏమి చదువుతున్నామో తమకే తెలియని పరిస్థితి నెలకొందని విద్యార్థినులు కన్నీటి పర్యంతం అయ్యారు.గురువారం అడ్వాన్స్ ఫౌండేషన్ స్కూలు విద్యార్థినులు,వారి తల్లిదండ్రులు పాఠశాల ఎదుట నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా విద్యార్థినులు తల్లిదండ్రులు మీడియాతో మాట్లాడుతూ బోధనపై కనీస అవగాహన లేని వారిని నియమించడంతో వారు బోధించే బోన్ అర్థం కావడం లేదన్నారు.విద్యార్థినులు అడిగే ప్రశ్నలకు డిప్యూటేషన్ పై వచ్చిన టీచర్లు సమాధానాలు కూడా నివృత్తి చేయలేకపోతున్నారన్నారు.తెలుగు, హిందీ, ఇంగ్లీష్,మ్యాథ్స్,రసాయన శాస్త్రం లపై , అధ్యాపకులకే అవగాహన లేకపోవడం శోచనీయమన్నారు.దీనిపై తాము ఎన్ని సార్లు అధికారులకు సమస్య విన్నవించినా న్యాయం చేయలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి తమ పిల్లలకు న్యాయం చేసి నాణ్యమైన విద్యను అందించాలని వారు కోరుతున్నారు.

## మాదక ద్రవ్యాలను కలిసికట్టుగా నిర్మూలిద్దాం-ఏసీపీ మురళీ మోహన్

- పిల్లలను సరైన మార్గంలో పెట్టాల్సిన బాధ్యత తల్లిదండ్రులతో పాటు అధ్యాపకులపైనా ఉంది-సిఐ కిషోర్
- డా. ఎల్ హెచ్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పాఠశాలలు,కళాశాలల యాజమాన్యాలకు అవగాహన సదస్సు






**మైలవరం,జూలై 18 (వార్తాప్రభ) :** మాదకద్రవ్యాలను కలిసికట్టు గా నిర్మూలిద్దామని ఏసీపీ మురళీ మోహన్ అన్నారు.స్థానిక డాక్టర్ లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం డ్రగ్ అబ్యూస్,ఫైట్ ఎగైనెస్ట్ నార్కోటిక్స్ పై మైలవరం సర్కిల్ పరిధి లోని మైలవరం,జి.కొండూరు,రెడ్డిగూడెం మండలాల్లోని అప్పర్ ప్రైమరీ స్కూల్స్ ప్రధానోపాధ్యాయులు,వివిధ కళాశాలల ప్రిన్సిపాల్స్ లతో డ్రగ్స్ నివారణ, తీసుకోవలసిన చర్యలు, విద్యాసంస్థల నిర్వాహకుల పాత్ర మరియు యాంటీ నార్కోటిక్ క్లబ్ ఏర్పాటు తదితర అంశా లపై మైలవరం ఏసీపీ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు జరిగింది.ఈ సందర్భంగా ఏసీపీ మురళి మోహన్ మాట్లాడుతూ యువత మాదక ద్రవ్యా లకు దూరంగా ఉండాలన్నారు.విద్యార్థు ల తల్లితండ్రులతోపాటు అధ్యాపకులు ఈ మాదక ద్రవ్యాల నిర్మూలనలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చా రు.విద్యార్థులు,యువత ఎన్నో ఆశయా లతో కళాశాలలో అడుగుపెడతారని, అయితే మాదక ద్రావ్యాల జోలికి పోయి మీ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని,తల్లిదండ్రులు మీ పై పెట్టుకున్న ఆశలను కూల్చివేయొద్దని అన్నారు.విద్యార్థులతో మాదకద్రవ్యాల జోలికి వెళ్ళమని తల్లిదండ్రుల ఆశలను నెరవేర్చుతామని ప్రతిజ్ఞ చేయించారు. మైలవరం సిఐ కె కిషోర్ బాబు మాట్లాడుతూ పిల్లలను సరైన మార్గంలో పెట్టాల్సిన బాధ్యత తల్లిదండ్రులతో పాటు అధ్యాపకులపైనా ఉందన్నారు. విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరం గా ఉండాలన్నారు.డ్రగ్ బి వారియర్స్ అనే ఒక క్లబ్ ఏర్పాటు చేసి ఆ క్లబ్లో ఒక అడ్వైజర్ కింద స్కూల్ కావచ్చు కాలేజ్ కావచ్చు ఈ క్లబ్ లో సోషల్ మీడియా యాక్టివిటీస్ పై మాదకద్రవ్యాలకు ఎడిట్ అయిన వారికి అండగా ఉండి వారిని పూర్తిగా మాదకద్రవ్యాలకు దూరంగా వుండే చర్యలు తీసుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో మైలవరం,జి.కొండూ రు ఎస్ ఐ లు హరిప్రసాద్, షబ్బీర్ అహ్మద్, లకిరెడ్డి బాలి రెడ్డి ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.అప్పారావు డా.లకిరెడ్డి అనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. ఇల్ల రవి,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సెంటు స్థలం సరిపోదని ఆనాడే చంద్రబాబు చెప్పారు



**విస్సన్నపేట,జూలై 18 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో పలు గ్రామాలలో 900 కు పైగా లబ్ధిదారులకు జగనన్న కాలనీల పేరు సెంటునర స్థలంతో వైసీపీ ప్రభుత్వంలో పట్టాలు పంపిణీ చేయడం జరిగింది. ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఎలాంటి అభివృద్ధి జరగలేదు. తెలంగాణలో ఉన్న వారికి సైతం లబ్ధిదారులుగా గుర్తించి పట్టాలు ఇవ్వటం కొసమెరుపుగా చెప్పుకోవచ్చు.గతంలో ప్రతిపక్షం లో ఉన్న తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ప్రస్తుత నవ్యాంధ్ర మూడవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సెంటు భూమి తో ఇంటి నిర్మాణం సరిపోదని చెప్పడం జరిగింది. మనసున్న మన ఎన్డీఏ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జగనన్న కాలనీలలో గతంలో ఇచ్చిన పట్టాలకు కొలతలు మార్చి రెండు సెంట్లుగా లబ్ధిదారులకు అందించాలని అటల్ బిహారీ వాజ్ పాయ్ పేరును కొన్ని కాలనీలకైనా గుర్తింపు ఇవ్వాలని ఎన్టీఆర్ జిల్లా విస్సన్నపేట మండల ఓబిసి అధ్యక్షులు సర్వేశ్వరరావు విజ్ఞప్తి చేయడం జరిగింది.

## వరాహాలను గ్రామానికి దూరంగా ఉంచాలి



**విస్సన్నపేట,జూలై 18 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో వరాహాలను గ్రామానికి దూరంగా ఉంచాలని ప్రజల కోరుతున్నారు. అంటు రోగాలు ప్రబలకుండా ముందస్తు చర్యలో భాగంగా అధిక వర్షాలు పడుతున్నందున యుద్ధ ప్రాతిపదికన పందులను గ్రామాలకు దూరంగా ఉంచాలని సర్వత్రా విజ్ఞప్తులు వెల్లివెత్తుతున్నాయి

## ఈ నెల 23నుంచి సచివాలయా లలో ఆధార్ క్యాంపు లు

**జి.కొండూరు,జూలై 18 (వార్తాప్రభ) :** మండలంలో ఈనెల అనగా జూలై 23వ తేదీ నుంచి 27 తేదీ వరకు 16 గ్రామ సచివాలయాలలో ఆధార్ క్యాంపు లు నిర్వహించనున్నట్లు స్థానిక ఎంపీడీవో ఏ.శ్రీనివాసరావు గురువారం ప్రకటనలో తెలిపారు. ఇచ్చిన షెడ్యూల్ ప్రకారము క్యాంప్ లు జరుగు గ్రామ సచివాలయాల లో దరఖాస్తులను వ్రాయుటకు మరియు పరిశీలన చేయుటకు ఆ సచివాలయం సిబ్బంది అయిన ముగ్గురు అనగా ఆయా సచివాలయాల డిజిటల్ అసిస్టెంట్లు, వెల్ఫేర్ అసిస్టెంట్లు, మహిళ పోలీసు ఇతర సిబ్బంది ఆధార్ క్యాంపు ల వద్ద విధులు నిర్వహిస్తారని తెలిపారు.23వ తేదీ గంగినేనిపాలెం, సి.హెచ్.మాధవరం, గడ్డమణుగు(జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, గంగినేని పాలెం)24వ తేదీ జి.కొండూరు–1,2 మరియు హెచ్.ముత్యాలంపాడు( జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జి.కొండూరు) 25వ తేదీ కట్టుబడిపాలెం మరియు కవులూరు–1,2 ( జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కవులూరు),26వ తేదీ వెల్లటూరు–1,2 మరియు కోడూరు( జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల, కోడూరు)26వ తేదీ వెలగలేరు(జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, వెలగలేరు)27వ తేదీ చెవుటూరు, వెంకటాపురం, కుంటముక్కల( జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, చెవుటూరు). షెడ్యూల్ ప్రకారం ఉదయం 8 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు ఆధార్ క్యాంపులో సర్వీసు అందజేయడం జరుగుతుందని వెల్లడించారు.సచివాలయ పరిధిలో పాఠశాలలు, కాలేజీలు మరియు అంగన్వాడీ పరిధిలో పెండింగ్ ఉన్నటువంటి ఆధార్ సర్వీసెస్ అందించడం జరుగుతుందని ఎంపీడీవో తెలియజేశారు.ముఖ్యంగా కొత్త ఆధార్ ఎన్రోల్మెంట్, ఆధార్ డాక్యుమెంట్ అప్డేట్ మరియు ఆధార్ బయోమెట్రిక్ అప్డేట్ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.

# తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



**కుత్బుల్లాపూర్ జూలై 18 (వార్తాప్రభ)**: తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుమల రేవంత్ రెడ్డి తెలంగాణ రైతులకు జీవితాంతం గుర్తుండి పోయేలా 2,00,000 ల రైతు రుణమాఫీని ప్రారంభించిన సందర్భంగా గురువారం టి.పి.సి.సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటిరెడ్డి పున్నారెడ్డి ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఆయన మాట్లాడుతూ... ఆనాడు ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రెండు లక్షల రైతు రుణమాఫీ కార్యక్రమాన్ని ప్రారంభించినందుకు తనకు ఎంతగానో సంతోషంగా ఉందని రైతు బాగుంటేనే మన దేశం బాగుంటుందని తెలియజేస్తూ రైతులకు ఇప్పుడే కాదు ఎల్లప్పుడూ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని హామీ ఇస్తూ రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో హామీ ఇచ్చినటువంటి ప్రతి పథకాన్ని అమలు చేసి తీరుతుందని తెలియజేస్తూ తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుమల రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లాల్ మొహమ్మద్ కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ గౌడ్, 125 డివిజన్ యువ నాయకుడు దండే రాజు , రావి నారాయణరెడ్డి నగర్ ఫేస్ 2.జనరల్ సెక్రెటరీ రాజేందర్ కుమార్, అనంతరావు, కిషోర్ కుమార్, ఎస్.కె బాబావాలి జలీల్ , సంజయ్,అన్వర్, వెంకట్రామిరెడ్డి, హర్భజన్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా "మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు



**అడ్డగూడూరు: జులై18 (వార్త ప్రభ )**అడ్డగూడూరు మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద మాజీ మంత్రి ,సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదేశ్వర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అడ్డగూడూరు బిఆర్ఎస్ మండల పార్టీ అద్వర్యంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి బాణసంచా కాల్చి ఘనంగా పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ దర్శనాల అంజయ్య ,మాజీ మార్కెట్ కమిటి డైరెక్టర్ పూలపెల్లి జనార్ధన్ రెడ్డి , మాజి మండల గ్రంధాలయ చైర్మన్ పాశం విష్ణువర్ధన్ రావు,పోగుల నర్సిరెడ్డి, బాలేంల బాబు మహాజన్ , గజ్జెల్లి రవి , తాళ్లపెల్లి కృష్ణ , బాలెంల అయోద్య , పయ్యావుల రమేష్ , గూడెపు నరేష్,బాలెంల పరశురాములు ,గూడెపు పరమేష్,చిత్తలూరి నరేష్,నవీన్, మందుల కిరణ్ ,బాలెంల మల్లేష్, నవీన్, బాస్కర్ రెడ్డి ,బాలెంల బాబు ,బాలెంల రామకృష్ణ , బాలెంల నర్సయ్య , వరిగడ్డి లోకేష్ , బోడ చింటు బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రైతుల రుణమాఫీ ప్రకటించిన సీఎం రేవంత్ రెడ్డికి క్షీరాభిషేకం

- ఇచ్చిన హామీల అమలు సీఎంకె సాధ్యం
- పాపిరెడ్డి నగర్ బస్తి అధ్యక్షుడు చంద్రారెడ్డి



**కూకట్ పల్లి, జులై 18 (వార్తప్రభ)**తెలంగాణ రాష్ట్రంలో అధికార కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రతిపక్షాలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నారని కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఊట్ల చంద్ర రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని రైతులకు రుణమాఫీ ప్రకటించి గురువారం నుంచి అమలు చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన సీఎం రేవంత్ రెడ్డికి బస్తి వాసులు తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన చంద్రారెడ్డి రైతు పక్షపాతి అయిన రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రైతులకు పెద్దపీట వేస్తూ గత కొంతకాలంగా పెండింగ్ లో ఉన్న రుణాలను కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే మాఫీ చేస్తూ ఇచ్చిన వాగ్దానాలను అమలు చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని కొనియాడారు. అన్నం పెట్టే రైతు అప్పుల్లో ఉండొద్దని లక్ష్యంతో ఒక రైతు బిడ్డగా ఇలాంటి ఒక నిర్ణయాన్ని తీసుకుని రైతు రుణమాఫీని ప్రకటించి అమలు చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డికి రాష్ట్ర ప్రజల సంపూర్ణ మద్దతు ఎప్పటికీ ఉంటుందన్న. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి చెంది దేశంలోనే మొదటి స్థానంలో నిలబడుతుందన్న ఆశాభావాన్ని చంద్రారెడ్డి వ్యక్తం చేస్తూ మరో మారు రాష్ట్ర రైతుల తరపున రేవంత్ రెడ్డికి చంద్రారెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు, బస్తి వసూలు సిహెచ్ రామకృష్ణారెడ్డి, అనంతరాములు ,కేవీ రాజు , నరసింహులు ముదిరాజ్, శ్రీధర్ పటేల్, లక్ష్మారెడ్డి ,జీ.వసంత రెడ్డి, పి శంకర్ రెడ్డి ,ఎం కనకా రెడ్డి, ఆంజనేయులు, ముత్యం వెంకటరెడ్డి, యాదగిరి మేస్త్రి, ఎల్లారెడ్డి, హెచ్.రాజిరెడ్డి, శరత్ రెడ్డి, శంకర్ రెడ్డి యాదగిరి,జగదీష్ ,వీరేశం ,సత్యనారాయణ, కుమార్, శ్రీనివాస్, చందు, లక్ష్మీ,అరుణ , సులోచన,మనక్క, లావణ్య, కల్పన తదితరులు పాల్గొన్నారు.

# చేనేత కార్మికుల రుణాలను మాఫి చేయాలి

**జనగాం జులై 18 (వార్తప్రభ)**: రైతులకు మాదిరిగానే చేనేత కార్మికులకు వివిధ పథకాల కింద ఇచ్చిన రుణాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మాఫీ చేయాలని జిల్లా కేంద్రమైన జనగాం మండలం ఎల్లంలకు చెందిన శ్రీ పద్మ వంశీ చేనేత సహకార సంఘం మాజీ అధ్యక్షుడు బిర్రు ఇస్తారి అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ చేనేత పరిశ్రమ మీద ఆధారపడే చేనేత కార్మికులు పేదరికంలో జీవనం కొనసాగిస్తూ దుర్భర జీవితంలో గడుపుతున్నందున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి న్యాయం చేయాలని కోరారు.

# "రైతు రుణమాఫీ" ప్రజా పాలనలో మరో సువర్ణ అధ్యాయం!!

- రైతన్నల కోసం లక్ష రూపాయల రుణమాఫీ
- సీఎం రేవంత్ రెడ్డి గొప్ప కమిట్ మెంట్ కలిగిన నేత
- ప్రజాభీష్టం మీద పాలన సాగించే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం
- మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, రామగుండం శాసనసభ్యులు



**పెద్దపల్లి/ గోదావరిఖని: జూలై 18 (వార్తాప్రభ ప్రతినిధి)**ప్రజా పాలనలో మరో సువర్ణ అధ్యాయం రైతన్నల కోసం లక్ష రూపాయల



రుణమాఫీ చేయడం అని అన్నారు రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్. ఈ మేరకు గురువారం రైతు రుణమాఫీ చేసే సంక్షేమ పథకానికి శ్రీకారం చుట్టిన నేపథ్యంలో గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బాణా సంచా కాల్చి సంతోషంతో మిఠాయి పంచి పెట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...... ఎన్నికల హామీ ప్రకారం రైతు రుణమాఫీ చేయడం కేవలం కాంగ్రెస్ ప్రభుత్వానికే సాధ్యపడుతుంది అని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి గొప్ప కమిట్ మెంట్ కలిగిన నేత అని కొనియాడారు. ప్రజాభీష్టం మీద పాలన సాగించే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని తెలిపారు. రాబోవు రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువచేసి తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బొంతల రాజేష్, తిప్పారపు శ్రీనివాస్, మహంకాళి స్వామి, ధీటి బాల రాజ్, ఆసిఫ్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

# నిర్లక్ష్యంతో సింగరేణిలో కనిపించని రక్షణ చర్యలు....!!

- ఉత్పత్తిపై ఉన్న శ్రద్ధ సేఫ్టీ పైన లేదు
- మృతుల కార్మిక కుటుంబాలకు బీఆర్ఎస్ ప్రగాఢ సానుభూతి
- ప్రమాదం... మృతికి కారకులైన అధికారులను సస్పెండ్ చేయాల్సిందే
- కోరుకంటి చందర్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు



**పెద్దపల్లి/ గోదావరిఖని: జూలై 18 (వార్తాప్రభ ప్రతినిధి)**నిర్లక్ష్యంతో సింగరేణిలో రక్షణ చర్యలు కనిపించడం లేదని దానికి మూల్యంగా కార్మికుల ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు రామగుండం మాజీ ఎమ్మెల్యే, జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్. ఈ మేరకు గురువారం పత్రికా ప్రకటనలో ఆర్జీ 3 పరిధిలోని ఓసిపి 2 గనిలో బుధవారం జరిగిన ప్రమాదానికి సంబంధించిన పలు అంశాలను వెల్లడించారు చందర్. సింగరేణి యాజమాన్యానికి ఉత్పత్తిపై ఉన్న శ్రద్ధ కార్మికుల సేఫ్టీ పైన కూడా ఉండాలి అని తెలిపారు. మృతుల కార్మిక కుటుంబాలకు బీఆర్ఎస్ పార్టీ ద్వారా ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ప్రమాదం, మృతికి కారకులైన అధికారులను సస్పెండ్ చేయాల్సిందే అని యాజమాన్యాన్ని చందర్ డిమాండ్ చేశారు.

# 10నిమిషాల గంజాయి మత్తుతో వందేళ్ల జీవితం సర్వనాశనం!!

- యంగ్ స్టర్స్ లైఫ్, ఎడ్యుకేషన్ పైన ఫుల్ కాన్సన్ట్రేషన్ చేయాలి
- ప్రతి ఒక్కరూ సమాజంలో బాధ్యతగా జీవించాలి.... సమాజం కొరకు జీవించాలి
- రమేష్, గోదావరిఖని ఏసిపి
- ఇంద్రసేనారెడ్డి, గోదావరిఖని వన్ టౌన్ ఎస్.హెచ్.ఓ.




**పెద్దపల్లి/ గోదావరిఖని: జూలై 18 (వార్తాప్రభ ప్రతినిధి)**10నిమిషాల గంజాయి మత్తుతో వందేళ్ల జీవితం సర్వనాశనం చేసుకోవద్దని, గంజాయి తదితర మాదక ద్రవ్యాలపై విద్యార్థులకు అవగాహన అవసరమని గోదావరిఖని ఏసిపి రమేష్, 1 టౌన్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఇంద్రసేనారెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని కాకతీయ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు గంజాయి



మాదకద్రవ్యాలపై అవగాహన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు గంజాయి, మాదక ద్రవ్యాలకు ఆకర్షితులు కావొద్దు అని.. వాటికి ఆకర్షితులు అయి జీవితాలు నాశనం చేసుకోవొద్దు అని చెప్పారు. అంతేకాకుండా విద్యార్థులు చదువుపై దృష్టి సారించి ఉన్నత లక్ష్యాలను పెట్టుకుని జీవితంలో ఉన్నత స్థానానికి ఎదగాలని సూచించారు. ప్రతి ఒక్కరూ సమాజంలో బాధ్యతగా జీవించాలి.... సమాజం కొరకు జీవించాలి అని అన్నారు. ఎటువంటి చెడు అలవాట్లు లేకుండా తమ తల్లీ తండ్రులకు, గురువులకు మంచి పేరు తీసుకురావాలని తెలియచేసారు. యంగ్ స్టర్స్ లైఫ్, ఎడ్యుకేషన్ పైన ఫుల్ కాన్సన్ట్రేషన్ చేయాలి అని సూచించారు. నివాస, నిర్మానుష్య ప్రాంతంలో ఎవరైనా గంజాయి అమ్మిన, పీల్చిన తమ దృష్టికి తేవాలని గంజాయి మహమ్మారి నిర్మూలలో అందరూ తమ వంతుగా కృషి చేయాలి అని కోరారు. అవగాహన కార్యక్రమంలో కళాశాల లెక్చరర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

# అధికారులు, ప్రజాప్రతినిధులతో ఫ్లై ఓవర్ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే గాంధీ

**శేరిలింగంపల్లి,జూలై 18 (వార్తాప్రభ)**:శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోనీ గోపన్ పల్లి తాండ



లో రూ. 28.5 కోట్ల అంచనావ్యయం తో నిర్మించిన ఫ్లైఓవర్ పనులను గురువారం ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ,డిప్యూటీ కమీషనర్ రజినీకాంత్ రెడ్డి,ఆర్ అండ్ బీ అధికారులు మరియు జిహెచ్ఎంసి అధికారులతో కలిసి గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ వంటి ఐటీ ప్రాంతాలు,రద్దీ ఉండే ప్రాంతాలలో చుట్టూ ప్రక్కల ప్రాంతాల ప్రజల సౌకర్యార్థం,ప్రత్యేక దృష్టి పెట్టి అన్ని హంగులతో,నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ ఫ్లై ఓవర్ల నిర్మాణం చేపట్టడం జరిగినదని అన్నారు.ఈ ఫ్లై ఓవర్ నిర్మాణం వలన గోపన్ పల్లి తాండ,తెల్లాపూర్,నల్లగండ్ల ప్రాంతాల్లోని ప్రజలకు ట్రాఫిక్ చిక్కులు తగ్గనున్నాయని అన్నారు.గోపన్ పల్లి తండా చౌరస్తా వద్ద వై ఆకారం లో ఫ్లై ఓవర్ ను నిర్మించడం జరిగినదని,గౌలిదొడ్డి నుండి వన్ వే ట్రాఫిక్ తరహాలో గౌలి దొడ్డి నుండి నల్లగండ్ల వైపు 430 మీటర్లు పొడవు మరియు గౌలిదొడ్డి నుండి తెల్లాపూర్ వైపు550 మీటర్ల పొడవు గల మొత్తం 16 నెంబర్స్ స్పాన్స్ తో ఫ్లై ఓవర్ నిర్మాణం చేపట్టడం జరిగినది కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి తెలియచేసారు.గచ్చిబౌలి డివిజన్ పరిధిలో ఇప్పటికే ప్రధాన ట్రాఫిక్ సమస్యలు ఉన్న ప్రదేశాల్లో ఫ్లైఓవర్లు,అండర్ పాసులు నిర్మించి తీవ్రమైన ట్రాఫిక్ సమస్యల నుంచి ప్రజలకు విముక్తి చేయడం జరిగిందని తెలిపారు.రాబోయే రోజుల్లో ట్రాఫిక్ సమస్యలు లేకుండా సాఫీగా వెళ్లే విధంగా పలు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు.ప్రస్తుత ఫ్లైఓవర్ నిర్మాణ పనుల్లో భాగంగా నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ,భద్రత విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమీషనర్ రజినీకాంత్ రెడ్డి, ఆర్ అండ్ బీ అధికారులు డీఈ సీతారామయ్య,ఏఈ అజయ్ కుమార్,జిహెచ్ఎంసి అధికారులు ఈఈ శ్రీనివాస్, డిఈ స్ట్రీట్ లైట్స్ మల్లికార్జున్, ఏ ఎం ఓ హెచ్ నగేష్ నాయక్, గచ్చిబౌలి డివిజన్ ఉపాధ్యక్షులు తిరుపతి, సీనియర్ నాయకులు శేఖర్, ప్రభాకర్,ప్రకాశ్,శ్రీరాములు, రమేష్,రాజు,నర్సింగ్ నాయక్, నరేష్,స్థానిక నేతలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

వార్తా ప్రభ

## హైదరాబాద్

# ఓపెన్ కాస్ట్ ప్రమాద ఘటన విషాదకరం!!

- బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తాం
- రాజ్ ఠాకూర్, రామగుండం ఎమ్మెల్యే



**పెద్దపల్లి/ గోదావరిఖని: జూలై 18 (వార్తాప్రభ ప్రతినిధి)**బుధవారం సింగరేణి ఆర్జీ 3 పరిధిలోని ఓసిపి2 గనిలో జరిగిన ప్రమాద ఘటన విషాదకరమని ఆవేదన వ్యక్తం చేశారు రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్. ఈ మేరకు గురువారం సింగరేణి ఏరియా ఆసుపత్రిలో ఉన్న మృతదేహాలను పరిశీలించిన అనంతరం ఎమ్మెల్యే అక్కడే ఉన్న మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం మీడియాతో ఎమ్మెల్యే మాట్లాడుతూ...... బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తాం అని అన్నారు. ప్రమాద సంఘటనపై దర్యాప్తు చేసేందుకు సింగరేణి ఉన్నత అధికారులకు సమాచారం అందించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారి వెంట మంథని ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు సోదరుడు శ్రీనుబాబు, కార్మిక నేత, మినిమం వేస్ అడ్వైజరీ బోర్డ్ చైర్మన్ జన ప్రసాద్ ఉన్నారు.

# కాంగ్రెస్ నేతకు ఎంపీ పరామర్శ!!

- ప్రకాష్ మాతృమూర్తికి లీడర్స్ పుష్పాంజలి



**పెద్దపల్లి/ గోదావరిఖని: జూలై 18 (వార్తాప్రభ ప్రతినిధి)**తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సెక్రటరీ పెద్దెల్లిని గురువారం పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ పరామర్శించారు. ఈ మేరకు గురువారం ప్రకాష్ ఇంటికి నేరుగా వెల్లి ఇటీవల మరణించిన తన మాతృమూర్తికి పుష్పాంజలి ఘటించారు ఎంపీ. ఈ సందర్భంగా వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా వారి వెంట రామగుండం ఎమ్మెల్యే, పలువురు కార్పొరేటర్లు ఉన్నారు.

# బిల్డర్ ముప్పా సుబ్బయ్య ఘన నివాళి

**శేరిలింగంపల్లి,జూలై 18 (వార్తాప్రభ)**:మియాపూర్ డివిజన్ పరిధిలోని నరేన్ గార్డెన్స్ లో జరిగిన వెస్ట్ జోన్ బిల్డర్స్ అసోసియేషన్ ఫౌండర్,ప్రెసిడెంట్ దివంగత ముప్పా



సుబ్బయ్య దశ దిన కర్మ కార్యక్రమంలో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ మరియు శ్రేయభిలాషులతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి,శ్రద్ధాంజలి ఘటించి,ఘన నివాళులర్పించిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ సుబ్బయ్య లేని లోటు తీరనిది అని, ఆయన కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి ని తెలియచేస్తున్నాను అని,వెస్ట్ జోన్ బిల్డర్స్ అసోసియేషన్ ఏర్పాటు చేసి,బిల్డర్స్ సమస్యల పరిష్కారానికి కృషి చేశారు అని,ఎన్నో సేవ కార్యక్రమాలు చేశారు అని,ఆయన సేవలు అమోఘం అని ఎమ్మెల్యే గాంధీ కొనియాడారు.సమాజ హితం సామాజిక సేవ తో పాటు తన స్వంత డబ్బులతో పార్క్ లను దత్తత తీసుకొని పర్యావరణ హితం పార్క్ లను అభివృద్ధి చేయడం జరిగినది అని,పార్క్ ల దత్తత తీసుకోని సుందరికరణ చెప్పటి అభివృద్ధి చేసి తన మార్క్ చూపించాడు అని,అనేక మొక్కలు నాటి కాలనీ లకు చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పాటు చేయడం జరిగినది అని ఎమ్మెల్యే గాంధీ కొనియాడారు.సుబ్బయ్య మన మధ్యన ఇక లేరు అన్న వార్త నన్ను ఎంతగానో బాధిస్తుంది అని,వారి కుటుంబ సభ్యులకు,శ్రేయభిలాషులకు, అభిమానులకి నా ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నాను సుబ్బయ్య ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడ్ని ప్రార్థిస్తున్నాను అని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీనివాసరావు,కె.వి ప్రసాదరావు,మోహనరావు, విద్యాసాగర్,చాపరాల శ్రీనివాసదాసు,చంద్రమౌళి,కోల్లి వెంకటేశ్వర రావు, శ్రీనివాస్,శ్రీనివాస్ యాదవ్ మరియు తదితరులు పాల్గొన్నారు.





వీధి కుక్కల దాడి లో చనిపోయిన విహన్ కుటుంబాన్ని పరామర్శించిన మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేంద్ర తదితరులు **వార్తా ప్రభ జవహర్ నగర్**

# ఎడిటోరియల్

## బాబు - పవన్.. ఎవరి ఢిల్లీ టూర్ వారిదేనా?

బాగా సాగే ప్రయాణాన్ని కోరి కష్టాలు కొని తెచ్చుకోవటం కొందరికి అలవాటుగా ఉంటుంది. ఈ విషయాన్ని ఏపీలోని కూటమి సర్కారు ఎంత త్వరగా గుర్తిస్తే అంత మంచిదన్న మాట బలంగా వినిపిస్తోంది. ఇప్పటికిప్పుడు.. ఈ రోజుకు ఈ రోజు తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు.. జనసేనాని పవన్ కల్యాణ్ మధ్య ఎలాంటి విభేదాలు లేవు. ఒకరినొకరు పరస్పర గౌరవాభిమానాలతో ముందుకు వెళుతున్నారు. కానీ.. భవిష్యత్తులో దూరం పెరగటానికి అవసరమైన బీజాలు ఒకటి తర్వాత ఒకటిగా పడుతున్న వైనాన్ని పలువురు వేలెత్తి చూపిస్తున్నారు. చంద్రబాబుతో పవన్ కల్యాణ్ ను పోలుస్తారా? లాంటి వాదనలను పక్కన పడేయాల్సిన అవసరం ఉంది. ఎవరు అవునన్నా.. కాదన్నా ఏపీలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో చారిత్రక విజయంలో చంద్రబాబు - పవన్ ల పాత్ర అత్యంత కీలకమని చెప్పాలి. ఇక్కడ ఎవరు ఎక్కువ? మరెవరు తక్కువ? అన్నది ప్రశ్నే కాదు. అయితే.. అలాంటి చర్చకు అవకాశం ఇచ్చేలా ఈ ఇద్దరు అధినేతల వ్యవహారశైలి ఉండకూడదు. అత్యుత్తమ స్థానాల్లో ఉన్న వారు చాలా అంశాల్ని పట్టించుకోరు. వారి విజన్ వేరుగా ఉంటుంది. కానీ.. జనసామ్యం ఆలోచనధోరణి అలా ఉండదు. వారిలో మొదలయ్యే చిన్న చిన్న వ్యత్యాసాలు తర్వాతి రోజుల్లో తీవ్రరూపం దాల్చి.. వాటి ప్రభావం అధినేతల మీద పడే వీలుంటుంది. కలిసికట్టుగా వ్యవహరించే ధోరణి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎలా అయితే వ్యవహరిస్తున్నారో.. అదే తీరును చంద్రబాబు ఫాలో అయితే సమస్యలు సగం తీరిపోయినట్లే. అనవసర చర్చకు తెర దించినట్లే. నిన్నటికి నిన్న సీఎం చంద్రబాబు ఢిల్లీకి వెళ్లారు. కేంద్ర మంత్రులతో భేటీ అయ్యారు. ఆయన ఢిల్లీ నుంచి తిరిగి వచ్చిన రెండు రోజులకే జనసేన అధినేత కం ఏపీ ఉప ముఖ్యమంత్రి ఢిల్లీ టూరు పెట్టుకున్నారు. అయితే.. పవన్ టూర్ లో మంత్రి హోదాలో ఢిల్లీలో జరిగే సమీక్షా సమావేశానికి హాజరవుతున్నారు. ఇలాంటి వాటికి సంబంధించిన సమాచారం ముందస్తుగా వచ్చి ఉంటుంది కాబట్టి.. ఢిల్లీకి వెళ్లే ముందు ఇద్దరు అధినేతలు కలిసికట్టుగా వెళ్లటం.. కేంద్రంలోని కీలక నేతల వద్దకు వెళ్లినప్పుడు ఇద్దరు కలిసి వెళ్లటం బాగుంటుంది. లేదంటే అనవసరమైన చర్చకు చేజేతులారా అవకాశం ఇచ్చినట్లు అవుతుంది. ఎక్కడిదాకానో ఎందుకు? తాజాగా చోటు చేసుకున్న పరిణామాణాన్నే తీసుకుంటే.. చంద్రబాబు ఢిల్లీ టూరుకు వెళ్లి వచ్చినంతనే.. పవన్ కల్యాణ్ ఢిల్లీకి వెళుతున్నారన్న వాదన మొదలైంది. దీని లోతుల్లోకి వెళితే.. పవన్ టూరు వెనుక అసలు విషయం అర్థమవుతుంది. కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ అధ్యక్షతన జలజీవన్ మిషన్ రివ్యూ భేటీ ఉంది. పంచాయితీ రాజ్.. గ్రామీణాభివృద్ధి శాఖా మంత్రిగా పవన్ హాజరవుతున్నారు. ఇంటింటికీ రక్షిత మంచినీరు అందించాలన్న ఉద్దేశంతో కేంద్రం తీసుకొచ్చిన ఈ కార్యక్రమాన్ని.. క్షేత్ర స్థాయిలో ఎలా అమలవుతుందన్నది కేంద్రం ఆలోచన. అందుకే రాష్ట్రాల మంత్రుల్ని ఢిల్లీకి ఆహ్వానించింది. కానీ.. డ్రాయింగ్ రూంల్లో కూర్చొని తీర్పులు ఇచ్చే వారు.. ఇంత లోతుల్లోకి వెళ్లరు. ఈ విషయాల్ని చెప్పరు. వారి బుర్రలకు ఏం తడితే అదే చెబుతారు. అందులోని అర్థసత్యాలు సత్యాలు మాదిరి చెలామణీ అవుతుంది. అందునా ఇప్పుడు నడుస్తున్నది సోషల్ మీడియా.. యూట్యూబ్ కాలం. అందులో ఎవరి బుర్రకో తట్టిన ఆలోచన.. ప్రధాన మీడియాలు సైతం ఫాలో కాక తప్పని పరిస్థితి. అందుకే.. దూరం పెరగకుండా ఎన్ని జాగ్రత్తలు తీసుకోవాలో అన్ని తీసుకోవాల్సి ఉంటుంది. కేంద్ర మంత్రి నిర్వహిస్తున్న రివ్యూ మీటింగ్ కు హాజరవుతున్న ఉప ముఖ్యమంత్రి పవన్.. ఆ తర్వాత మరికొందరు కేంద్ర మంత్రుల్ని కలిసే వీలుందని చెబుతున్నారు. అదే జరిగితే.. సామాన్య ప్రజల్లో జరిగే చర్చ.. చంద్రబాబు ఢిల్లీ వెళ్లారు.. పవన్ ను తీసుకెళ్లలేదు.. అందుకే బాబు ఢిల్లీ నుంచి తిరిగి వచ్చినంతనే పవన్ బయలుదేరి వెళ్లారని. ఇలాంటి ప్రచారాలతో ఏం జరుగుతుంది? అని కొందరు ప్రశ్నించొచ్చు. కానీ.. తర్వాతి రోజుల్లో ఇలాంటి అంశాలకు సమాధానాలు చెప్పాల్సిన అవసరం వస్తుంది. అందుకే.. కొన్ని అంశాల్ని కలిసికట్టుగా ఉన్నామన్న విషయాన్ని అవసరం లేకున్నా చెప్పాల్సిన అవసరం ఉందన్నది అటు చంద్రబాబు.. ఇటు పవన్ కల్యాణ్ లు గుర్తించాలని కోరుకుంటున్నారు. మరేం జరుగుతుందో చూడాలి.

## 48 వ,డివిజన్ వైసీపీ అధ్యక్షులు పిళ్లా సూరిబాబు (జగ్గు) దంపతులు ఆధ్వర్యంలో కనకదుర్గమ్మవారికి ఆషాడ సారే సమర్పణ

### ప్రత్యేక పూజల్లో పాల్గొన్న విజయవాడ నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి



**విజయవాడ పశ్చిమ జులై 18 :(వార్తా ప్రభ ప్రతినిధి )**ఆషాడ మాసాన్ని పురస్కరించుకుని 48 వ,డివిజన్ వైసీపీ అధ్యక్షులు పిళ్ళా సూరిబాబు (జగ్గు )దంపతులు ఆధ్వర్యంలో ఇంద్రకీలాద్రిపై వేంచేసియున్న శ్రీ కనకదుర్గ అమ్మవారి కి సారే సమర్పించారు. ఈ వేడుకల్లో పాల్గొన్న నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి ప్రత్యేక పూజలు నిర్వహించారు. చిట్టినగర్ బంగారయ్య కొట్టు కొండ పైభాగం నుండి మేళతాళాలతో అర్చక స్వాములు విన్నకోట శ్రీనివాస శర్మ వేద మంత్రాలతో ముత్తయిదువులు జై జై దుర్గ అనే నామస్మరణతో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక నగర మేయర్ రాయన భాగ్య లక్ష్మి తో పాటుగా 48 వ డివిజన్ కార్పొరేటర్ అత్తులూరి ఆదిలక్ష్మి , పెద్దబాబు మరుపిల్ల రాజేష్ (51డివిజన్)కార్పొరేటర్, పైలా సురేష్, దుర్గా బ్యాంకు మాజీ చైర్మన్ కొరగంజి భాను, తొత్తడి వరలక్ష్మి, బాయణ అమర్నాథ్, కండిబోతున గురువులు ఈతకోటు శ్రీను తదితరులు పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు ఈ సారే కార్యక్రమం బంగారి కొట్టు సెంటర్, ఆంజనేయ వాగు, నెహ్రూ బొమ్మ సెంటర్, బ్రాహ్మణ వీధి, మీదుగా అమ్మవారి సన్నిధికి చేరుకోగా ఈ కార్యక్రమంలో పోతిన ఉపేంద్ర కుటుంబ సభ్యులు,పోతిన సురేష్ , (వైజాగ్)పోతిన శివ,పోతిన అప్పారావ్ కుటుంబ సభ్యులు పిల్లా ఏళ్లరావు కుటుంబ సభ్యులు అన్నపూర్ణమ్మ, భవాని అమ్మ దంపతులు (కాకినాడ ) స్థానిక పెద్దలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జనసేనపార్టీ క్రియాశీలక సభ్యత్వ ప్రారంభం



**ఇబ్రహీంపట్నం జూలై 18 (వార్తా ప్రభ ప్రతినిధి):-** కొండపల్లి పట్టణ పరిధిలో జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదును గురువారం ఆ పార్టీ నాయకులు ప్రారంభించారు. బీ కాలనీ సచివాలయం వద్ద ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేసి సభ్యత్వాలు నమోదు చేస్తున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఈనెల 28 వరకు ప్రియాసేలకు సభ్యత్వ నమోదు కొనసాగుతుందన్నారు. జనసేన పార్టీ నాయకులు, జన సైనికులు, వీర మహిళలు, వారి కుటుంబాలకు అండగా ఉండేందుకు జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ప్రారంభించిన రూ.5 లక్షల జీవిత బీమా, రూ.50 వేల ప్రమాద బీమాతో కూడిన క్రియాశీలక సభ్యత్వాన్ని ప్రతి ఒక్కరూ తీసుకోవాలని కోరారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్ చార్జి అక్కల గాంధీ, ఉమ్మడి కృష్ణా జిల్లా ఉపాధ్యక్షుడు బొళియశెట్టి శ్రీకాంత్, మున్సిపాలిటీ అధ్యక్షుడు చెరుకుమల్లి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో విలేకరులందరికి విజయ సాయి రెడ్డి బేషరతుగా క్షమాపణ చెప్పాలి

- విజయసాయి రెడ్డిని రాజ్యసభ సభ్యత్వంగా రద్దు చేయాలి
- ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్స్ అసోసియేషన్ నాయకులు డిమాండ్




**విజయవాడ పశ్చిమ జులై 18 :(వార్తా ప్రభ ప్రతినిధి )**రాష్ట్రంలో విలేకరుల పట్ల అమర్యాదపూర్వకంగా మాట్లాడిన రాజ్యసభ సభ్యులు విజయసాయి రెడ్డి విలేకరులకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్స్ అసోసియేషన్ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని చిట్టినగర్ లోని ఏ పి ఎమ్ పి ఏ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో విజయసాయి రెడ్డి నోటి దూల తగ్గించుకోవాలని హెచ్చరించారు. అక్షరం ముక్క రాని నిశానిలే ఎంతో మర్యాదగా మాట్లాడుకునే ఈ రోజుల్లో రాజ్యసభ సభ్యులు అనే విషయాన్ని విస్మరించి డబ్బు మదంతో విర్రవేగుతున్న విజయసాయి రెడ్డి మునుముందు తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని ఏ పి ఎమ్ పి ఏ నాయకులు హెచ్చరించారు. ప్రపంచంలో భారతదేశం ప్రజాస్వామ్య వ్యవస్థ కి ప్రత్యేక స్థానం ఉంది. కానీ మనదేశంలో రాజ్యసభ సభ్యులు దిగజారుడు వ్యాఖ్యలతో మన ప్రజాస్వామ్య వ్యవస్థని కించపరిచే విధంగా రాజ్యసభ సభ్యులు నోరు పారేసుకోవడం పట్ల సభ్యత్వం రద్దు చేయాలని, ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్స్ అసోసియేషన్ నాయకులు డిమాండ్ చేశారు .లేదా స్వచ్ఛందంగా రాజ్యసభ సభ్యత్వం కి విజయసాయి రెడ్డి రాజీనామా చేయాలని హితవు పలికారు. విజయసాయి రెడ్డి నిజంగా నీతి పరుడని నిరూపించు కొని ప్రత్యర్థులు డిమాండ్ మేరకు డి ఎన్ ఏ పరీక్షలకు సిద్ధంగా కావాలని లేదా విలేకరులకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని ఏ పి ఎమ్ పి ఏ నాయకులు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు వీర్ల శ్రీరామ్ యాదవ్,రాష్ట్ర కార్యదర్శి యేమినేని వెంకట రమణ, విజయవాడ నగర అధ్యక్షులు తాళ్లూరు అనిల్ కుమార్, నగర కార్యదర్శి గుర్రం శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు కోటా రాజా,సంయుక్త కార్యదర్శి మానేపల్లి మల్లిఖార్జునరావు,కార్యనిర్వాహక కార్యదర్శి నాగోతి శ్రీనివాసరావు (ఎన్ ఎస్ ఆర్), నాయకులు పెట్లూరి కుమార్, రాచాబత్తుని కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## వ్యాపారస్థులకు మరోసారి అండగా నిలిచిన టీడీపీ వాణిజ్య విభాగం

- మంత్రి పయ్యావుల దృష్టికి వ్యాపారస్థుల సమస్యలు తీసుకెళ్లిన దూండి రాకేశ్
- ఆర్థిక శాఖ మంత్రి చొరవతో తాత్కాలికంగా ఆగిన సీఓసీ, జీఎస్టీ అధికారుల భేటీ
- వ్యాపారస్థులకు టీడీపీ అండగా ఉంటుందని తెలిపిన రాకేశ్



**విజయవాడ పశ్చిమ జులై 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)** వ్యాపారస్థులకు తెలుగుదేశం పార్టీ వాణిజ్య విభాగం మరోసారి అండగా నిలిచింది. వాణిజ్య విభాగం రాష్ట్ర అధ్యక్షులు దూండి రాకేశ్ చొరవతో ఛాంబర్ ఆఫ్ కామర్స్ తో జీఎస్టీ అధికారులు ఏర్పాటు చేసిన సమావేశం తాత్కాలికంగా వాయిదా పడింది. వాణిజ్య పన్నుల శాఖ అధికారులు “ట్యాక్స్ పేయర్స్ ఫెలిస్టేషన్” పేరట రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రతీ వ్యాపారస్థుని దగ్గరకు వెళ్లి వ్యాపార సంబంధ విషయాలతో పాటు పన్ను వసూళ్లకు సంబంధించిన వివరాలను తెలుసుకునే ప్రయత్నం చేశారు. అయితే దీనిపై వ్యాపారస్థులు విముఖత వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాతే వ్యాపారస్థులు ఎలాంటి అభద్రతా భావం లేకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో వ్యాపారాలు చేసుకోలుగుతున్నామని చెప్పుకొచ్చారు. ఇలాంటి సమయంలో అధికారులు పన్ను వసూళ్లు చేస్తే మరింత నష్టపోతామని తెలిపారు. ఈ విషయాన్ని టీడీపీ వాణిజ్య విభాగం అధ్యక్షులు దూండి రాకేశ్, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన మంత్రి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. దీంతో ఛాంబర్ ఆఫ్ కామర్స్ తో జీఎస్టీ అధికారులు ఏర్పాటు చేసిన సమావేశం తాత్కాలికంగా వాయిదా పడింది. ఈ విషయంలో దూండి రాకేశ్ చూపించిన చొరవను ఆర్యవైశ్యులు, ఇతర వ్యాపార సంఘాలు అభినందించాయి. దీనిపై స్పందించిన రాకేశ్.. వ్యాపారస్థులకు తెలుగుదేశం పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని తెలిపారు. వ్యాపారస్థులకు ఎలాంటి అవసరం వచ్చిన సరే సహాయసహకారాలు అందించడానికి ముందుంటుందని రాకేష్ పేర్కొన్నారు.

## తోడుతున్న కొద్దీ బయట పడుతున్న టన్నుల కొద్దీ సిల్ట్

### వర్షాకాలంలో శానిటరీ సిబ్బందికి డ్యూటీలు అగ్ని పరీక్షలే.....




**విజయవాడ పశ్చిమ జులై 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని కొన్ని డివిజనుల్లో శానిటరీ సిబ్బందికి విధులు అగ్నిపరీక్ష లాంటిదే ముఖ్యంగా కొండ ప్రాంతాల్లో సిబ్బందికి నరకయాతననే చెప్పాలి. కొండ పై భాగంలో చెత్తా చెదారం వర్షం నీటితో పాటుగా దిగువకు కొట్టుకొచ్చి ప్రధాన రోడ్లు పై మేట వేయడం జరిగుతుంది. శానిటరీ సిబ్బంది నిర్విరామంగా శ్రమించినా ....ఎప్పటికప్పుడు తిష్ట వేసిన చెత్తా చెదారం తొలిగించినా మరో జల్లు కురిపించిందంటే సిబ్బంది గుండె జల్లు మనాల్సిందే. గురువారం 47 వ,డివిజన్ పరిధిలోని చిట్టినగర్ లో చిట్టి పార్కు ఎదురుగా డ్రైనేజీ లో తీసిన కొద్దీ టన్ను ల కొద్దీ సిల్ట్ బయటకు వస్తూనే ఉంది. సిబ్బంది రెక్కలు ముక్కలు అవుతున్నాయి. చూపరులకు పగవారికూడా ఇలాంటి ఉద్యోగాలు వద్దురా దేవుడా... అనిపించక మానదు అంటే అతిచయోక్తి కాదు. శానిటరీ సూపర్వైజర్ ఓబేశ్వరరావు పర్యవేక్షణ లో 47వ, డివిజన్ శానిటరీ ఇన్స్పెక్టర్ జక్కా రమేష్ తన సిబ్బంది తో మురుగు కాలువల్లో తిష్ట వేసిన సిల్ట్ ని బయటకు తీశారు. దాని మురుగు నీరు తగ్గాక ఆ సిల్ట్ ని మున్సిపల్ ట్రాక్టర్లు ద్వారా బయటకు తరలించారు.

## గోనెగండ్లలో జనసేన క్రియాశీలక సభ్యత్వం ప్రారంభం



**గోనెగండ్ల.జూలై 18.(వార్తాప్రభ ప్రతినిధి ) :**జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు ఎమ్మిగనూరు నియోజక వర్గపు ఇంచార్జి రేఖగౌడ్ గురువారం రోజు మండల కేంద్రమైన గోనెగండ్ల నందు వివిధ గ్రామాలకు చెందిన ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించి సభ్యత్వ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం రేఖగౌడ్ మాట్లాడుతూ ప్రమాదాల బారిన పడి మరణించిన ఎందరో జనసేన కార్యకర్తలకు ఆసరాగా వారి కుటుంబాలకు మనోధైర్యాన్ని ఇస్తూ కొండంత అండగా నిలబడి భీమా సదుపాయం కల్పించి భరోసా కల్పించే పార్టీ దేశంలోనే ఏదైనా ఉందంటే ప్రతి జనసేన కార్యకర్త గర్వంగా జనసేన పార్టీ మాత్రమే ఉందని గొప్పగా చెప్పగలరని పేర్కొన్నారు. పార్టీకోసం అహర్నిశలు కష్టపడి పనిచేసే ప్రతి జనసేన కార్యకర్త తప్పక క్రియాశీలక సభ్యత్వాన్ని పొందాలన్నారు. జూలై 18 వ తేది నుంచి జూలై 28 వ తేది వరకు దాదాపు 10 రోజులపాటు చేసే సభ్యత్వ కార్యక్రమంలో పాల్గొని ప్రతి జనసైనికునికి సభ్యత్వం చేయించే బాధ్యతను తీసుకోవాలన్నారు. పార్టీ ఆవిర్భావం నుంచి కష్టపడి పనిచేసిన కార్యకర్తలకు నాయకులకు త్వరలోనే గౌరవ ప్రదమైన సముచిత స్థానం కల్పించే విధంగా కృషిచేస్తానన్నారు. ఇప్పటి నుంచే పార్టీ పటిష్ఠం కోసం గ్రామస్థాయి నాయకులు ఏకమై పార్టీని బలోపేతం దిశగా అడుగులు వేయాలని కోరారు. సభ్యత్వ నమోదు కార్యక్రమంలో జనసేన పార్టీ ఎమ్మిగనూరు నియోజక వర్గ నాయకులు గానిగ బాషా, గోనెగండ్ల మండల నాయకులు, మాలిక్, ఖాసిం సాహెబ్, సుభాన్, మధు, మల్లి కార్జున, పుట్టపాశం గ్రామ నాయకులు, రామంజినేయులు,భాస్కర్, శ్రీరామ్, హనుమంతు, కైరవాడి నాయకులు, దూద్ పీరా, ఇస్మాయిల్, ఖలీల్, రంగస్వామి, బాషా, ఐరన్ బండ నాయకులు నాగేష్, రంగస్వామి, ఇబ్రహీం, షేక్షవలి, గబ్బర్, జీలాన్, మునాఫ్,పాల్గొన్నారు.

## కస్తూర్బా కళాశాలకు బైరెడ్డి, బోయిళ్ళ ఇన్వర్టర్ బహుకరణ

**కనిగిరి జూలై 18 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం పామూరు




పట్టణంలోని సీఎస్ పురం రోడ్ నందుగల కస్తూర్బా బాలికల కళాశాలకు పామూరు మండల మాజీ సింగిల్ విండో చైర్మన్ బైరెడ్డి జయరామిరెడ్డి, సీఎస్ పురం మండల మాజీ సింగిల్ విండో చైర్మన్ బోయుళ్ళ నారాయణరెడ్డి గురువారం 50 వేల రూపాయల విలువగల ఇన్వర్టర్ ను బహుకరించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కె.సజన కళాశాల తరపున దాతలకు కృతజ్ఞతలు తెలిపి, బైరెడ్డి జయరామిరెడ్డిని దుశ్శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో వగ్గంపల్లి సర్పంచ్ దేవనబోయిన సుబ్బయ్య, పోక నాయుడు, మొగళ్ళూరు సుబ్రమణ్యం, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## శాంతి భద్రతలను పరిరక్షించండి

- ఎమ్మెల్యే ఉగ్ర నరసింహ రెడ్డి




**కనిగిరి జూలై 18 వార్తా ప్రభ ప్రతినిధి** శాంతి భద్రతలను పరిరక్షించాలని గురువారం కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ను కోరారు. జిల్లా ఎస్పీగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఏఆర్ దామోదరును గురువారం భేటీ అయ్యారు. అందులో భాగంగా ఎస్పీని దుశ్యాలువతో సన్మానించి పూల మొక్కను బహుకరించారు. అనంతరం జిల్లాలో న్యాయపరమైన, చట్టపరమైన సమస్యలను పరిష్కరించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఎస్పీకి సూచించినట్లు కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి తెలిపారు.

## శ్రీ వేణుగోపాల స్వామి దేవస్థానం షాపుల వేలం పాటకు మంచి స్పందన

**విజయవాడ పశ్చిమ ,జులై 18, (వార్తా ప్రభ ప్రతినిధి):** విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని స్థానిక కొత్తపేటలోని శ్రీ వేణుగోపాలస్వామి దేవస్థానమునకు చెందిన ఎనిమిది షాపులకు అద్దె ప్రాతిపదికన జరిగిన వేలంపాటకు మంచి స్పందన లభించింది. దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ కె అనురాధ ఆధ్వర్యంలో ఈ షాపులకు గురువారం వేలంపాట వేయడం జరిగింది. ఈ



సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కొత్తపేట పోలీసు గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు . వేలంపాట కార్యక్రమంలో దేవస్థానం కమిటీ అధ్యక్షులు వంజరపు సూర్యారావు , పలువురు కమిటీ సభ్యులు పాల్గొని పర్యవేక్షించారు. వేలంపాట అనంతరం కమిటీ అధ్యక్షులు వంజరపు సూర్యారావు మాట్లాడుతూ దేవస్థానానికి చెందిన ఎనిమిది షాపులకు సంబంధించి ప్రతినెల నెలకు 78,700 రూపాయల ఆదాయం రానుందని చెప్పారు. అలాగే 8 షాపుల ముందస్తు డిపాజిట్లు పైన నాలుగు లక్షల రూపాయల మేరకు ఆదాయం దేవస్థానానికి వచ్చిందని ఆయన చెప్పారు.

## గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులకు ఎన్జీఓ సంఘం అండ

**- సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వచ్చి పరిష్కారానికి కృషి.- ఏపీ ఎన్జీవో ఎన్టీఆర్ నేత ఎ. విద్యాసాగర్**

**విజయవాడ ,జూలై 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)**సచివాలయ ఉద్యోగులకు ఇకపై ఏపీ ఎన్జీవో సంఘం అన్నివేళలా అండగా ఉంటుందని ఎన్టీఆర్ జిల్లా ఎన్జీవో సంఘం అధ్యక్షులు ఎ. విద్యాసాగర్ అన్నారు. గాంధీనగర్ లోని ఎన్జీవో హోమ్ లో గురువారం



నాడు ఏపీ ఎన్జీజీఓస్ నగర శాఖ అధ్యక్షులు సీవీఆర్ ప్రసాద్ ఆధ్వర్యంలోతొలి సారిగా గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులకు సభ్యత్వం కల్పించారు. నగరంలో వివిధ సచివాలయ ఉద్యోగులు ఏపి ఎన్జిఒ సంఘం నగరశాఖలో సభ్యత్వం తీసుకున్న సందర్భంగా విద్యాసాగర్ మాట్లాడుతూ ఇప్పటివరకు సచివాలయ ఉద్యోగుల సమస్యలపై ఒంటరిగానే చేసిన పోరాటాలలో ఇకనుంచి ఏపీ ఎన్జీవో అసోసియేషన్ కూడా మరింత బలంగా వీరి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సత్వర పరిష్కారం కోసం కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. ఏపీ ఎన్జీవో అసోసియేషన్ కు ఏడు దశాబ్దాల పైబడి ఉద్యమ చరిత్ర ఉందన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు ఎదుర్కొన్న ప్రతి సమస్యకు ఏపీ ఎన్జీవో అసోసియేషన్ సహేతుక పరిష్కారం చూపిందన్నారు. ఎంతో చరిత్ర కలిగిన ఇటువంటి సంఘంలో వార్డు సచివాలయ ఉద్యోగులు నేటి నుంచి సభ్యులుగా కొనసాగడం మీ సమస్యలు పరిష్కారానికి ఎంతో దోహదపడుతుందన్నారు. ముఖ్యంగా ఉద్యోగుల హక్కుల పరిరక్షణలో ఏపీ ఎన్జీవో సంఘం ఏనాడూ...ఏ ప్రభుత్వంతోనూ రాజీ పడలేదన్నారు. చట్టబద్ధంగా ఉద్యోగులకు సంక్రమించిన హక్కులకు భంగం కలిగిన ప్రతీ సందర్భంలోనూ ఏపీ ఎన్జీవో అసోసియేషన్ పోరాటాలలో ముందు వరసలో ఉందన్నారు. సచివాలయం ఉద్యోగులకు నగర నాయకులు నిరంతరం అందుబాటులో ఉండాలన్నారు. మన సంఘంలోని ఏ సభ్యునికైనా సమస్య ఉత్పన్నమైతే పరిష్కారం కోసం ఉన్న మార్గాలను, అవకాశాలను పరిశీలించి అంతిమంగా సంఘ సభ్యునికి న్యాయం చేయడమే లక్ష్యంగా నాయకులు పని చేయాలన్నారు. ఐదు దశాబ్దాలుగా తమ సంఘంలోని సభ్యుల సమస్యల పరిష్కారంలో ఏపీ ఎన్జీవో అసోసియేషన్ కు ఎంతో మంచి పేరు ప్రతిష్టలు ఉన్నాయని గుర్తు చేశారు. ప్రభుత్వ అకాక్ష మేరకు పారదర్శకమైన సేవలు అందించి సచివాలయ వ్యవస్థకు పేరు ప్రఖ్యాతులు తేవాలని విద్యాసాగర్ కోరారు .నగర శాఖ అధ్యక్షులు సీవీఆర్ ప్రసాద్ మాట్లాడుతూ నగరంలోని మూడు నియోజకవర్గాల పరిధిలో 2500 మంది సచివాలయ ఉద్యోగులకు సంఘంలో సభ్యత్వం కల్పించేందుకు నగర సంఘం నాయకులు ప్రతి సచివాలయాన్ని సందర్శించి అక్కడికక్కడే సచివాలయం ఉద్యోగులకు సభ్యత్వం కల్పించనున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ఎం.రాజుబాబు నగర శాఖ అధ్యక్షుడు సివిఆర్ ప్రసాద్ సెక్రటరీ ఎస్ కె నజీరుద్దీన్ నగర శాఖ నాయకులు రాజశేఖర్, వి.వి. ప్రసాద్ శ్రీనివాసరావు,శివలీల, శ్రీనివాస్, షేక్ ఖాసీం, కె శివశంకర్, గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల సంఘం నాయకులు కె గోపయ్య, యండి మెహబూబ్, వి సుజాత, సూర్యప్రభ ఉద్యోగుల పాల్గొన్నారు

# లక్ష మందికి ఉపాధి అవకాశాలు కొల్లు రవీంద్ర!!!



**మచిలీపట్నం జూలై 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మచిలీపట్నానికి త్వరలో చాలా పరిశ్రమలు రాబోతున్నాయని, లక్ష మంది నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించబడతాయని రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఆబ్కారీ శాఖ మంత్రివర్యులు కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. శుక్రవారం మధ్యాహ్నం నగరంలోని రహదారులు భవనాలు అతిథి గృహంలో మంత్రివర్యులు పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ చాలామంది పారిశ్రామికవేత్తలు మచిలీపట్నంలో పరిశ్రమలు నెలకొల్పడానికి ముందుకు వస్తున్నారన్నారు. అందులో భాగంగానే కోట్లాది రూపాయలతో బిపిసిఎల్ ఆయిల్ రిఫైనరీ ఏర్పాటు కాబోతున్నదన్నారు. అలాగే విద్యుత్తు, బ్యాటరీల స్టోరేజీ తదితర పరిశ్రమలు నెలకొల్పడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఏర్పాట్లు చేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యంగా భావించి తాము పని చేస్తున్నామని ప్రజలందరూ సహకరించాలన్నారు. గత ప్రభుత్వం తీసుకొచ్చిన భూ హక్కు (ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్) చట్టం వలన నిజమైన హక్కుదారుడు చాలా నష్టపోయే ప్రమాదం ఉందని గుర్తించే తమ ప్రభుత్వం ఆ చట్టాన్ని రద్దు చేసిందన్నారు. మచిలీపట్నం పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో డ్రైనేజీ మురుగునీటి వ్యవస్థ సరిగా లేదని, చెత్తాచెదారం పేరుకుపోయి ఉందని, కొన్ని డివిజన్లో కాలువల నుండి పూడికలను తొలగించేందుకు ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టామని త్వరలో అన్నిచోట్ల చేపట్టి పారిశుధ్యం మెరుగుపరుస్తామన్నారు. త్వరలో అంతర్గత రహదారులు, ఆర్ అండ్ బి రహదారులు అన్నీ కూడా చేపట్టి బాగు చేస్తామన్నారు. అమృత్ పథకం కింద 58 కోట్ల రూపాయల వ్యయంతో మచిలీపట్నంను అభివృద్ధి పరుస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఎంపీ లాడ్స్ మరికొన్ని నిధులతో పట్టణంలో ప్రణాళిక బద్ధంగా పలు అభివృద్ధి పనులు చేపట్టి మంచి నగరంగా తీర్చి దిద్దుతామన్నారు.

# పంట సాగుదారు హక్కు పత్రాలుపై రైతులకు అవగాహన



**చేజర్ల జులై 18 (వార్తాప్రభ)** కౌలు రైతులకు పంట సాగుదారు హక్కు పత్రాలు సిసిఆర్సి గురించి వావిలేరు మరియు పాడేరు గ్రామాలలో గురువారం రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సీసీఆర్సి వల్ల రైతులకు ఏవిధంగా ఉపయోగాలు ఉన్నాయో మండల వ్యసాయాధికారి వుఖ్యం శశిధర్ వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ వెంకటేశ్వర్లు వీఏఏ సూర్య నారాయణ కౌసల్య వీఆర్ఓ కోటేశ్వర రావు మరియు ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో అకాల మృత్యువాత పడిన కానిస్టేబుల్ కుటుంబానికి బీమా నగదు అందజేత

యాక్సిస్ బ్యాంకు తరుపునుండి వచ్చిన 64 లక్షల చెక్కును అందించిన

ఎన్.టి.ఆర్.జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు



**విజయవాడ పశ్చిమ జులై 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)** రోడ్డు ప్రమాదంలో అకాల మృత్యువాత పడిన కానిస్టేబుల్ కుటుంబానికి యాక్సిస్ బ్యాంకు అందించే భీమా నగదు 64 లక్షల రూపాయల చెక్కును గురువారం పోలీస్ కమీషనర్ కార్యాలయంలో యాక్సిస్ బ్యాంకు వారు పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు చేతుల మీదుగా చనిపోయిన కానిస్టేబుల్ మారేపోగు మోహన్ రావు కుటుంబ సభ్యులకు అందించారు. యాక్సిస్ బ్యాంకు వారు పోలీస్ వారికి ప్రత్యేకంగా వారి బ్యాంకు లో అకౌంట్స్ వున్న పోలీస్ వారు ప్రమాదవశాత్తు చనిపోతే వారి కుటుంభానికి ప్రమాద భీమా కింద 60 లక్షల రూపాయలను మరియు వారి పిల్లల చదువుల నిమిత్తం పిల్లలు ఒకొక్కరికి నాలుగు లక్షల రూపాయల చొప్పున ప్రమాద భీమా సౌకర్యం కల్పించడం జరిగింది. ఈ నేపధ్యంలో ఎన్.టి.ఆర్.జిల్లా పోలీస్ కమీషనరేట్ లోని సిటీ ఆర్మడ్ రిజర్వు నందు విధులు నిర్వహిస్తున్న ఏ.ఆర్.పి.సి. 3359 మారేపోగు మోహన్ రావు ఈ ఏడాది మార్చి 28 తేదిన విధులు ముగించుకుని ఇంటికి తిరిగి వస్తున్న క్రమంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించినాడు. వారి కుటుంబానికి ప్రమాద భీమా నగదు 60 లక్షల రూపాయలను మరియు వారి కుమారుడి చదువు నిమిత్తం నాలుగు లక్షల రూపాయల చొప్పున 4 లక్షల రూపాయలను మొత్తం 64 లక్షల రూపాయల చెక్కును పోలీస్ కమిషనర్ వారి కార్యాలయం నందు యాక్సిస్ బ్యాంకు వారు, పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా చనిపోయిన కానిస్టేబుల్ మారేపోగు మోహన్ రావు కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నగర పోలీస్ కమిషనర్ తోపాటు అడ్మిన్ డి.సి.పి. కృష్ణమూర్తి నాయుడు, ఏ.ఓ. రంగారావు, ఏ.ఆర్.ఏ.సి.పి. కృష్ణం రాజు, యాక్సిస్ బ్యాంకు క్లస్టర్ హెడ్ మురళి, బ్రాంచ్ మేనేజర్ ప్రదీప్, సి.ఎస్.ఎం. కె.వి. ప్రసన్న కుమార్, బి.ఆర్.ఓ. మహేష్, ఎన్.టి.ఆర్ జిల్లా పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం. సోమయ్య, రాష్ట్ర పోలీస్ అసోసియేషన్ ఉపాధక్షురాలు నాగిని, అసోసియేషన్ సంఘ సభ్యులు మరియు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మేయర్ శాంతి కోటేష్ గౌడ్ అధ్యక్షతన మున్సిపల్ లో అత్యవసర సమావేశం...

ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి,



**జవహర్ నగర్,జులై,18:(వార్తా ప్రభ)** జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ లో అత్యవసర కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. మేయర్ దొంతగానీ శాంతి కోటేష్ గౌడ్అధ్యక్షతన జరిగిన అత్యవసర కౌన్సిల్ సమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న మాజీమంత్రి మేడ్చల్ నియోజకవర్గం శాసన సభ్యులు చామకూర మల్లారెడ్డి, ఈ సమావేశంలో 18 నెలల బాలుడు విహాన్ వీధి కుక్కల దాడిలో మరణించిన నేపథ్యంలో జవహర్ నగర్ పరిసర ప్రాంతాల్లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు చేపట్టాల్సిందిగా అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఈ సమావేశంలో డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్, మరియు స్థానిక కార్పొరేటర్లు కో-ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ కమిషనర్ తాజ్ మోహన్ రెడ్డి, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రైతులు పండించిన అన్ని పంటలకు స్వామినాథన్ కమిటీ సిఫారసులు అమలు చేయాలి

- వ్యవసాయ పంపుసెట్లకు స్మార్ట్ మీటర్ల విధానం రద్దు చేయాలి
- విజయవాడ ఎం.పి. కేశినేని శివనాద్ కు విజ్ఞప్తి చేసిన రాష్ట్ర రైతు సంఘాల సమన్వయ సమితి





**విజయవాడ పశ్చిమ జులై 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)** జాతీయ స్థాయిలో సంయుక్త కిసాన్ మోర్చా పిలుపు మేరకు కేంద్రంలో అధికారంలో వున్న ప్రభుత్వం 2020-21 రైతు ఉద్యమం సందర్భంగా వ్రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలనే ప్రధాన డిమాండ్లతో ఈరోజు ఉదయం విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథు కు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘాల సమన్వయ సమితి కన్వీనర్ మాజీ వ్యవసాయ శాఖామంత్రివర్యులు వడ్డే శోభనాద్రీశ్వరరావు నేతృత్వంలో పలు రైతు సంఘాల రాష్ట్రస్థాయి నేతలు పూర్తి వివరాలతో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వడ్డే శోభనాద్రీశ్వరరావు మాట్లాడుతూ 2020-21 రైతుల ఉద్యమం సందర్భంగా కేంద్రం నూతనంగా తీసుకువచ్చిన వ్యవసాయ చట్టాలను నిలుపుదల చేయాలని, రైతులు పండించిన పంటలకు వ్యవసాయ ఉత్పత్తి ఖర్చుల మీద 50శాతం అదనంగా కలిపి రైతులు పండించిన అన్ని పంటలకు మద్దతు ధరలు నిర్ణయించాలని, వ్యవసాయ పంపుసెట్లకు స్మార్ట్ మీటర్ల విధానం రద్దు చేయాలని, విద్యుత్ ప్రైవేటీకరణ చట్టం 2022 రద్దు చేయాలని, వ్యవసాయ సంబంధిత ఉపకరణాలైనటువంటి ఎరువులు, విత్తనాలు, పురుగు మందులు, విద్యుత్ శక్తి, పెట్రోల్ ఉత్పత్తులు, ట్రాక్టర్లు సంబంధిత వాహనాలపై జి.ఎస్.టి. రద్దు చేయాలని, రైతు అనుకూలమైన భూసేకరణ చట్టం 2013 అమలు చేసేటప్పుడు ప్రతి సంవత్సరం పెరిగే భూమి ధరలను పరిగణనలోకి తీసుకుని అమలు చేయాలని, రైతులు, వ్యవసాయ కార్మికులకు ఒకసారి రుణ విముక్తి కలిగించాలని, రైతుల ఉద్యమం పోరాటంలో చనిపోయిన 736 మంది రైతులకు జ్ఞాపకార్థం స్మారక స్థూపం ఏర్పాటు చేయాలని, రైతు ఉద్యమ పోరాటంలో రైతులపై పెట్టిన కేసులన్నీ కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించాలని, తదితర డిమాండ్లను నేటికీ కేంద్ర ప్రభుత్వం అమలు చేయకపోవటం బాధాకరమని అన్నారు. దీనిపై విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ స్పందిస్తూ రైతు సంఘాల సమన్వయ సమితి ఇచ్చిన ప్రధాన డిమాండ్లను పార్లమెంటు దృష్టికి, కేంద్ర వ్యవసాయ మంత్రి దృష్టికి తీసుకు వెళ్ళి పరిష్కరించే దిశగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం సీనియర్ నాయకులు వై.కేశవరావు, సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు, రాష్ట్ర తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి కుర్రా నరేంద్ర, కార్యనిర్వాహక కార్యదర్శి గుండపనేని ఉమావర ప్రసాద్, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘాల సమన్వయ సమితి రాష్ట్ర నాయకులు సింహాద్రి ఝాన్సీ, ఎం.యలమందారావు, మరీదు ప్రసాదబాబు, పి.వి.ఆంజనేయులు, చల్లపల్లి విజయ, దడాల సుబ్బారావు, కోగంటి కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ హెల్మెట్ ధరించడం పై అవగాహన!!!

- అసహనం వ్యక్తం చేసిన కలెక్టరేట్ మహిళా ఉద్యోగులు!!!
- ఆర్టీవో అధికారులు ఉద్యోగుల మధ్య వాగ్వాదం!!!




**మచిలీపట్నం జూలై 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ద్విచక్ర వాహనంపై ప్రయాణం చేసేటప్పుడు ప్రయాణికులు హెల్మెట్ ఖచ్చితంగా ధరించాలని ద్విచక్ర వాహనదారులకు జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ సూచించారు. మచిలీపట్నం గురువారం కలెక్టర్ జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఆర్టీవో (రవాణా శాఖ అధికారులు) అధికారులతో కలిసి హెల్మెట్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వేర్ హెల్మెట్ సేవ్ లైఫ్ అనే నినాదాన్ని గుర్తు చేశారు. ద్విచక్ర వాహనంపై ప్రయాణం చేసేటప్పుడు వాహనదారులు ఖచ్చితంగా హెల్మెట్ ధరించాలని అన్నారు. రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు హెల్మెట్ ప్రాణాలను రక్షిస్తుందని , ఇకనుంచి కలెక్టరేట్ ఉద్యోగులు ద్విచక్ర వాహనంపై కార్యాలయంకు వచ్చేటప్పుడు ఖచ్చితంగా హెల్మెట్ ధరించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఆదేశాలు జారీ చేశారు. ద్విచక్ర వాహనంపై కలెక్టర్ కార్యాలయం కు వస్తున్న ఇతరులు కూడా హెల్మెట్ ధరిస్తే గాని కలెక్టర్ కార్యాలయం లోపలికి అనుమతి లేదని అన్నారు. ఇదిలా ఉండగా ద్విచక్ర వాహనదారులు ఖచ్చితంగా హెల్మెట్ ధరించాలని ఆదేశాలు జారీ చేసిన వెంటనే అమలుపరచడంపై పలువురు అసహనం వ్యక్తం చేశారు. డ్రైవ్ నిర్వహించిన రోజు నుంచే ఖచ్చితంగా హెల్మెట్ ధరించాలి అనే ఆదేశాలు జారీ చేయటం మంచి పరిణామమే కానీ ఒక్క రోజు కూడా మినహాయింపు ఇవ్వకపోవడం పై మహిళా ఉద్యోగులు కొందరు పెదవివిరుస్తున్నారు. కొంత సేపు ఆర్టీవో అధికారులు మహిళా ఉద్యోగుల మధ్య వాగ్వాదం జరిగింది . ఆర్టీవో అధికారులు హెల్మెట్ ధరించకపోతే పెనాల్టీలు విధిస్తామని చెప్పడం, ద్విచక్ర వాహనాలు వెళ్లకుండా ఆపడం పలువురు మహిళలు తీవ్రంగా ఖండించారు. కలెక్టర్ కార్యాలయం ముందే (ఆర్టీవో) రవాణా శాఖ అధికారులు, సిబ్బంది హెల్మెట్ కొనుగోలు చేయాలని వాహనదారులను ఆదేశించారు. ముందుగానే ఎక్కువ ధరలకు పక్కనే ప్రైవేట్ వ్యక్తులు ఏర్పాటు చేసిన హెల్మెట్లు కొనుగోలు చేయాలని ఆదేశాలను ద్విచక్ర వాహనదారులను దుయ్యబడ్డారు. ఏది ఏమైనా ద్విచక్ర వాహనదారులు జిల్లా కలెక్టర్ హెల్మెట్ ఖచ్చితంగా ధరించడం అనే ఆదేశాలు జారీ చేయడం శుభ పరిణామమేనని అంటున్నారు వాహనదారులు.



# జిల్లాలో ప్రారంభమైన కుష్టు వ్యాధిగ్రస్తుల గుర్తింపు సర్వే !!!



**మచిలీపట్నం జూలై 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)** నేటి నుండి జిల్లాలో ఉన్న కుష్టు వ్యాధిగ్రస్తులను ప్రాథమిక దశలోనే గుర్తించుటకు జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారిని డాక్టర్ జి. గీతాబాయి అధ్యక్షతన డాక్టర్ ఏ వెంకట్రావు జిల్లా లెప్రసీ నియంత్రణ అధికారి పర్యవేక్షణలో వైద్యాధికారులు, ఆరోగ్య కేంద్ర నోడల్ అధికారులు ద్వారా క్షేత్రస్థాయి సిబ్బందికి లెప్రసీ కేస్ డిటెక్షన్ క్యాంపెయిన్ పై శిక్షణ కార్యక్రమంను పూర్తిచేసి సర్వే నిర్వహించుటకు ఆశా కార్యకర్త ఒక మగ వాలంటీర్ ను గ్రూపు సభ్యులుగా ఏర్పాటు చేసుకొని కుటుంబ సర్వే కార్యక్రమాన్ని ప్రారంభించినారు. ఈ సందర్భంగా మచిలీపట్నంలోని నారాయణపురం పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్టి. సి. హెచ్ .వి. వీరేంద్రనాథ్ మాట్లాడుతూ ఈ ఎల్ .సి. డి .సి .కార్యక్రమం నేటి నుండి 14 రోజుల పాటు క్షేత్రస్థాయి ఆరోగ్య సిబ్బంది టీం సభ్యులుగా ఏర్పడి గృహ దర్శనములు ద్వారా కుటుంబ సభ్యులలో ఎవరైనా వ్యాధిగ్రస్తులు ఉన్న ఎడల గుర్తించి తెలియజేయడం జరుగుతుంది . ఈ కుష్టి వ్యాధి యొక్క ప్రధాన లక్షణాలు చర్మంపై స్పర్శ లేని రాగి రంగు గల మచ్చలు మరియు చర్మం పొడిగా ఉండటం, కనుబొమ్మలు, కనురెప్పల వెంట్రుకలు రాలిపోవడం, కనురెప్పలు మూతపడకపోవడం, మందమైనా మెరిసే జిడ్డు గల చర్మం ,చేతుల నుండి వస్తువులు జారిపోవడం, అరిచేతులు ,అరికాళ్ళలో స్పర్శ కోల్పోవడం, తెలియకుండానే చేతులు, కాళ్లలో బొబ్బలు రావడం, చేతి వేళ్ళు ,కాలి వేళ్ళు వంకర్లు తిరిగి అంగవైకల్యం రావటం , కాళ్లకు చెప్పులు జారిపోవుట ,కాళీ పాదము క్రిందికి పడిపోవడం నడకలో మార్పు, పాదాలు వాపు ,చల్లని లేదా వేడి వస్తువులు స్పర్శ తెలియక పోవడం మొదలైన అనుమానిత లక్షణాలు ఉన్న ఎడల మీ ఇంటి వద్దకు వచ్చినటువంటి క్షేత్రస్థాయి సిబ్బంది కి తెలియజేసిన వారివివరాలను ఏఎన్ఎం లాగిన్ ద్వారా వైద్యాధికారికి తెలియజేస్తూ సదరు వ్యక్తికి సంబంధించిన పూర్తి వివరాలతో రిఫరల్ స్లిప్పును వైద్యాధికారి వద్దకు పంపించడం జరుగుతుంది. తదుపరి వైద్యాధికారి వ్యాధిగ్రస్తునికి సంబంధించిన లక్షణాలను బట్టి వ్యాధి నిర్ధారణ చేసి మల్టీ డ్రగ్ తెరఫీ మందులను వైద్య సిబ్బంది ద్వారా ఉచితంగా అందించటం జరుగుతుంది. వ్యాధి చికిత్స కాలమందు ఆరోగ్య సిబ్బంది పర్యవేక్షణ తప్పనిసరిగా ఉంటుంది. కావున ప్రజలందరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఇలాంటి లక్షణాలు ఉన్నవారు పరీక్ష చేయించుకొని వ్యాధి నిర్ధారణ చేయించుకోవలసినదిగా వైద్యాధికారి ప్రజలను కోరినారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆరోగ్య విద్య మరియు విస్తరణాధికారి బి. శివసాంబిరెడ్డి ,కే స్వర్ణకుమారి ఏ.ఎన్.ఎం., జి .రఘు శ్యాంబాబు ల్యాబ్ టెక్నీషియన్,వై. శివసుధ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు .

# " దిల్‌సుఖ్‌నగర్ సాయిబాబా ఆలయంలో జులై 21న గురుపౌర్ణమి

- మీడియాతో సమావేశం నిర్వహించిన ట్రస్ట్ సభ్యులు
- పాల్గొన్న ఆలయ చైర్మన్ జీవి శ్యాం కుమార్



**హైదరాబాద్ /ఎల్బీనగర్,జులై 18 (వార్తప్రభ):** దిల్‌సుఖ్‌నగర్‌లోని సాయిబాబా ఆలయంలో ఈ నెల 21న నిర్వహించే గురుపౌర్ణమి వేడుకలకు సంస్థాన్ ట్రస్ట్ తరఫున సకల ఏర్పాట్లు చేసినట్లు చైర్మన్ బివి శ్యామ్‌కుమార్ తెలిపారు. గురువారం సాయిబాబా ఆలయ సమావేశం హాల్లో ట్రస్ట్ సభ్యులు మీడియాతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆహ్వాన పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ మాట్లాడుతూ...ఈ నెల 20 నుంచి 22 వరకు వేడుకలు జరుగుతాయని ఛైర్మన్ స్పష్టం చేశారు. సాధారణ భక్తులు, వృద్ధులకు, విఐపిలకు వేర్వేరుగా దర్శన ఏర్పాట్లు చేశామని వివరించారు. ఆలయ ప్రాంగణం తీరొక్క పువ్వుతో సుందరంగా అలంకరణ చేస్తామని తెలిపారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తామని,ఆదివారం రోజు సెలవు దినం కావడంతో భక్తులు లక్ష మంది వరకు సాయినాథ్ ను దర్శించుకునే అవకాశం ఉందని ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.

# హెల్మెట్ విలువ భారం కాదు "ప్రాణం"

హెల్మెట్ ధరించడంపై ర్యాలీ




**మచిలీపట్నం జూలై 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)** జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో గురువారం "హెల్మెట్ ధరించడంపై" వన్-కె అవగాహన నడక(ర్యాలీ) జిల్లా కోర్టు ప్రాంగణము నుండి ప్రారంభమై నగర ప్రధాన వీధుల గుండా రేవతి థియేటర్ సెంటర్ వరకు, తిరిగి జిల్లా కోర్టు ప్రాంగణం చేరుకునేలా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణ సారిక, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ విచ్చేసి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. హెల్మెట్ ధరించడం భారం కాదు- "రక్షణ", హెల్మెట్ ధారణ-ప్రాణానికి రక్షణ అంటూ నినాదాలు చేస్తూ నగర ప్రధాన వీధుల గుండా ర్యాలి సాగింది. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ప్రయాణం చేయాలని అవగాహన కల్పిస్తూ జిల్లా కోర్టు ఉద్యోగులు, వివిధ సంస్థల లో పనిచేసే ప్రభుత్వ ఉద్యోగులు పోలీసులు వన్ కె ర్యాలీలో పాల్గొన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.వి రామకృష్ణయ్య, పలువురు న్యాయమూర్తులు, న్యాయవాదులు,పోలీస్, రవాణా వివిధ శాఖల అధికారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

# దేశంలో మహెూత్తర కార్యక్రమం చేపట్టిన డిప్యూటీ సీఎం

- పవన్ కళ్యాణ్ లక్ష్య సాధనకు మనమంతా పాటుపడాలి
- పౌర సరఫరా శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పిలుపు

**విజయవాడ పశ్చిమ జులై 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)** జనసేన పార్టీ 4వ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం పశ్చిమ నియోజకవర్గంలో జనసేన పార్టీ పీఏసీ చైర్మన్, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ చేతుల మీదుగా గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ దేశంలో ఏ పార్టీ చేయని ఒక మహెూన్నతమైన కార్యక్రమం పవన్ కళ్యాణ్ మొదలుపెట్టారు. అలాంటి కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. జనసేన పార్టీ సభ్యత్వం తీసుకుంటే ప్రమాదవశాత్తు ఏదైనా జరగరానిది జరిగితే వాళ్ల కుటుంబానికి జనసేన పార్టీ నుంచి ఐదు లక్షల రూపాయలు ఇచ్చే విధంగా ఏర్పాటు చేయటం నిజంగా పవన్ కళ్యాణ్ గొప్ప మనసుగురించి తెలియజేస్తుందని అన్నారు. అదేవిదంగా చనిపోయిన ఇద్దరు జనసైనికుల కుటుంబాలకి 5 లక్షల రూపాయలు చెక్కులు అందజేశారని మనోహర్ గుర్తు చేశారు. 42 వ,డివిజన్ జనసేన పార్టీని అధ్యక్షురాలుతిరుపతి అనూష మాట్లాడుతూ పశ్చిమ నియోజకవర్గంలో 10,000 మెంబర్షిప్స్ చేయటమే లక్ష్యంగా పాటు పడతామని ప్రకటించారు. పశ్చిమ నియోజకవర్గం లో పార్టీకి అండగా తానున్నానని నాదెండ్ల మనోహర్ ఇక్కడికి రావడం మా అదృష్టం అని అన్నారు.. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం కమిటీ చైర్మన్ కళ్యాణం శ్రీనివాసరావు,అమ్మిశెట్టి వాసు, మండలి రాజేష్,జనసేన పార్టీ నాయకులు, డివిజన్ అధ్యక్షులు,వీర మహిళలు పాల్గొన్నారు.



# మండల సర్వసభ్య సమావేశంలో ఎంపీ, ఎమ్మెల్యే



**విరులపాడు,జూలై 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)** నందిగామ నియోజకవర్గం వీరులపాడు మండలం వెల్లంకి గ్రామంలో రోడ్డు నిర్మాణం నిమిత్తం విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివ చిన్ని, స్థానిక శాసనసభ్యులు తంగిరాల సౌమ్య కార్యక్రమంలో పాల్గొని మండల పార్టీ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. అలాగే పార్లమెంటు సభ్యులు కేశినేని చిన్ని వారి నిధుల నుండి కోటి 72 లక్షలు వెల్లంకి నుంచి జుజ్జూరుకు రోడ్డు నిర్మాణం కొరకు మరియు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రీనివాస్ కుమార్, చీదిరాల భారత రెడ్డి, దాములూరు మధుసూదన్ రావు, గురజాల అజయ్ కుమార్, కాపా రాంబాబు, తమ్మిశెట్టి వీరబాబు శ్రీనివాస్ అనేక మంది మండల నాయకులు, గ్రామ నాయకులు, రకరకాల హెూదాల్లో ఉన్నటువంటి వారందరూ కార్యక్రమానికి హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేశారు

## పారిశుధ్యం, తాగునీటి సమస్యలపై ప్రత్యేక దృష్టి

### – మున్సిపల్, సచివాలయ సిబ్బందికి ఆర్డీవో ఆదేశం



**ఇబ్రహీంపట్నం, జులై 18 (వార్తా ప్రభ ప్రతినిధి):**– కొండపల్లి పట్టణంలో ప్రధానంగా పారిశుధ్యం, తాగునీటి సమస్యలను పునరావృతం కాకుండా మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలని విజయవాడ రెవెన్యూ డివిజన్ అధికారి, కొండపల్లి మున్సిపల్ ప్రత్యేకాధికారి సిహెచ్.భవాని శంకర్ ఆదేశించారు. కొండపల్లి పురపాలక సంఘం కార్యాలయంలో పట్టణ సమస్యలపై కౌన్సిలర్లు, మున్సిపల్, సచివాలయం సిబ్బంది, వివిధ రాజకీయ పార్టీల నాయకులతో గురువారం సాయంత్రం సమీక్షా సమావేశం నిర్వహించారు. పలువురు కౌన్సిలర్లు పట్టణంలో ప్రధానంగా తాగునీరు, పారిశుధ్యం, వీధి దీపాలు, కొండపల్లి ప్రధాన రహదారి విస్తరణ, బస్టాండ్ నిర్మాణం, జాతీయ రహదారిపై వీధి దీపాలు, బాలికల ఉన్నత పాఠశాల వద్ద ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం, పరిశ్రమల నుంచి పన్నుల రూపంలో మున్సిపాలిటీకి రావల్సిన వాటా సమస్యలను ఆర్డీవో దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ ఏ ఒక్క వార్డులో తాగునీటి సమస్య లేకుండా చూడాలన్నారు. అవసరమైతే వాటర్ ట్యాంకుల ద్వారా తాగునీరు సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పట్టణంలో ప్రతిఒక్క వీధి దీపం వెలగాల్సిందేనని లేకుంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పారిశుధ్య నిర్వహణకు ప్రతి వార్డుకు ముగ్గురు సచివాలయం సిబ్బందిని కేటాయించేందుకు వెంటనే ఆదేశాలు జారీ చేయాలని మున్సిపల్ కమిషనర్ కు సూచించారు. ఎవరైనా పనిచేయకపోతే విధుల నుంచి తప్పించనున్నట్లు హెచ్చరించారు. బస్టాండ్ నిర్మాణం విషయమై వెంటనే ఆర్టీసీ అధికారులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. ఇళ్ల పట్టాలు, రోడ్లు సమస్యను తహసీల్దార్ పరిశీలించి రిపోర్టు పంపితే పరిష్కరిస్తామన్నారు. సమావేశం దృష్టికి వచ్చిన సమస్యలను అధికారులు చిత్తశుద్ధితో పరిష్కరించాలని సూచించారు. మరోసారి జరిగే సమావేశానికి స్థానిక ఎమ్మెల్యే, ఎంపీ హాజరవుతారని, ఇవే సమస్యలు పునరావృతమైతే సచివాలయ, మున్సిపల్ అధికారులపై చర్యలకు వెనకాడేది లేదని హెచ్చరించారు. అనంతరం ఆర్డీఓకు మున్సిపల్ కౌన్సిలర్లు కొండపల్లి బొమ్మను జ్ఞాపికగా అందజేశారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ శంకర్ నాయక్, తహసీల్దార్ రాజు, మున్సిపల్ కౌన్సిలర్లు, వివిధ పార్టీల నాయకులు, మున్సిపల్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## గంగానమ్మ అమ్మవారికి ఆషాడం సారె సమర్పణ



**ఇబ్రహీంపట్నం జులై 18(వార్తా ప్రభ ప్రతినిధి):**–తూర్పు ఇబ్రహీంపట్నం శ్రీ కోదండ రామాలయ కమిటీ ఆధ్వర్యంలో గురువారం మహిళలు అత్యంత వైభవంగా గంగానమ్మ అమ్మవారికి ఆషాడం సారె సమర్పించడం జరిగింది. రామాలయం నుంచి గంగానమ్మ అమ్మవారి ఆలయమునకు ఆషాడం సారితో మహిళలు ప్రదర్శనగా తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో, కోలాటం, జానపద నృత్యాలతో కోలాహలంగా అమ్మవారి ఊరేగింపులో పాల్గొన్నారు. ముందుగా భక్తులు కోదండ రామాలయంలో సీతమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అక్కడి నుండి అమ్మవారి ఉత్సవ విగ్రహంతో ఊరేగింపుగా బయలుదేరి గంగానమ్మ తల్లి దేవస్థానం వరకు కోలాటం జానపద నృత్యాలతో అమ్మవారిని ఊరేగించారు ఈ కార్యక్రమంలో కోదండ రామాలయం కమిటీ సభ్యులు కోయ వెంకట సుబ్బారావు, నాదెండ్ల వెంకటరమణ చనుమోలు కోయ వెంకట్రావు, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్పోరేషన్ ఆదాయానికి గండి కొడుతున్న వారిపై చర్యలు తీసుకోండి

### మున్సిపల్ కమిషనర్ కి దాడి జగన్ విజ్ఞప్తి



**విజయవాడ పశ్చిమ జులై 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ పార్కింగ్ లు ఆక్షన్ లో పాడుకొని కార్పొరేషన్ కి డబ్బులు కట్టకుండా ప్రజల నుంచి పార్కింగ్ ఫీజు వసూలు చేస్తూ జేబులు నింపుకుంటు కార్పొరేషన్ ఆదాయానికి గండి కొడుతున్న కాంట్రాక్టర్ల మీద చర్యలు తీసుకోవాలని విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ని దాడి జగన్ కోరారు. గత ప్రభుత్వం హయాంలో ప్రజాప్రతినిధులు అండతో ఇష్టారాజ్యంగా పార్కింగ్ స్థలాలు పాడుకొని ప్రజల నుంచి పార్కింగ్ వసూలు చేస్తూ కార్పొరేషన్ కి జమ చేయకపోవడం పరిపాటిగా మారిందన్నారు. 2022 సంవత్సరంలో కొంతమంది కార్పొరేటర్లు ఇదే విధంగా కాలేశ్వరరావు మార్కెట్ మరియు గాంధీజీ మున్సిపల్ హై స్కూల్ మున్సిపల్ కార్పొరేషన్ పార్కింగ్ ఆక్షన్ లో పాడుకొని డబ్బులు జమ చేయకపోవడం జరిగిందన్నారు. అంతేకాకుండా నిబంధనలకు విరుద్ధంగా మరొక రెండు నెలలు సమయం పొడిగించుకోవడం జరిగిందని ఇదంతా గత ఎమ్మెల్యే కనుసనల్లోనే జరిగిందని దాడి జగన్ ఆరోపించారు. మళ్లీ ఇప్పుడు కార్పొరేషన్ ఉన్నత ప్రజాప్రతినిధి కనుసనల్లోనే ఇప్పటి పార్కింగ్ దందా జరిగిందని ఒక ప్రధాన పత్రికలో వచ్చిన వార్తతో కార్పొరేషన్ ఆదాయానికి ఎంత గండిపడిందో అర్థమవుతుందన్నారు. కార్పొరేషన్ ఆస్తులు కాపాడుదామని విజయవాడ నగరం అభివృద్ధి చేద్దామని జగన్ అన్నారు.

## సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ప్రజలకు అవగాహన కార్యక్రమాలు

- హెల్ సెక్రటరీలు కచ్చితంగా డోర్ టు డోర్ క్యాంపెయిన్ నిర్వహించాలి
- ఇంచార్జ్ కమిషనర్ డాక్టర్ ఏ మహేష్ ఆదేశాలు



**విజయవాడ పశ్చిమ జులై 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)**హెల్త్ సెక్రటరీలు ప్రతిరోజు ప్రజలకు సీజనల్ వ్యాధులైన డెంగ్యూ, మలేరియా బారిన పడకుండా ఉండేందుకు ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి డోర్ టు డోర్ క్యాంపెయిన్ కచ్చితంగా నిర్వహించాలని అధికారులకు అదేశాలు ఇచ్చారు. విజయవాడ నగరపాలక సంస్థ ఇంచార్జి కమిషనర్ డాక్టర్ ఏ మహేష్ గురువారం ఉదయం తన పర్యటనలో భాగంగా శ్రీనివాస నగర్, 16, 17, 18 వ డివిజన్లు, రాణి గారి తోట, 50వ డివిజన్ గొల్లపాలెం గట్టు ప్రాంతాలలో పర్యటించి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.ముందుగా శ్రీనివాస నగర్ కాలనీలో పర్యటించి అక్కడ కింద పడిన చెట్టు కొమ్మలను చూసి వెంటనే ప్రజలకు ఎటువంటి ఆటంకం కలగకుండా అది తీసివేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. 16 వ డివిజన్ కాలానగర్ ,17, 18 వ డివిజన్ రామాలయం స్ట్రీట్, లక్కీ బార్ రోడ్, రాణి గారి తోట పర్యటించి అక్కడ రోడ్ల పైన నిలిచి ఉన్న వర్షపు నీటి నిలువలను వెంటనే పరిశుభ్రపరచాలని వర్షపు నీరు సైడు కాలువలో ప్రవహించేటట్టు చూసుకోవాలని డ్రైన్లు లేనిచోట కచ్చా డ్రైనే వెంటనే తీయించి రోడ్డుపై ప్రవహిస్తున్న వర్షపు నీటిని సైడ్ డ్రైన్ లోకి వెళ్లేటట్టు చూడాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. రోడ్లపై ఉన్న ఆవులను చూసి వెంటనే వీఏఎస్ ని క్యాటిల్ డ్రైవ్ నిర్వహించి ఆవులను షెడ్డులోకి తరలించి, ఆవులను రోడ్ల పైన వదిలేసిన యజమానులకు జరిమానా విధించాలని ఆదేశాలు ఇచ్చారు. తదుపరి 51వ డివిజన్ గొల్లపాలెం గట్టు ప్రాంత పర్యటించి పారిశుధ్య నిర్వహణ సక్రమంగా జరగాలని ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.

## వర్కింగ్ జర్నలిస్టుల సమస్యల సాధనకు కృషి చేస్తాం



**తొర్రూర్ జులై 18 (వార్తా ప్రభ)**పట్టణ కేంద్రంలోని స్థానిక విశ్రాంతిభవనంలో గురువారం తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల నూతన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షుడు జలగం శేఖర్ తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల జాతీయ కౌన్సిల్ సభ్యుడు తీగల కృష్ణారెడ్డి పాల్గొని సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ వర్కింగ్ జర్నలిస్టుల సంక్షేమం కోసం కృషి చేస్తామన్నారు. వర్కింగ్ జర్నలిస్టులంతా ఐక్యంగా ఉండి సమస్యల సాధన కోసం సమిష్టిగా పోరాటం చేసి మన హక్కులను సాధించుకుందామని పిలుపునిచ్చారు. తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం సభ్యత్వం పొందాలనుకునే వారు సంఘ సభ్యులకు సంప్రదించాలని కోరారు.అదేవిధంగా గత కొన్ని ఏళ్లుగా వివిధ పత్రికలలో వర్కింగ్ జర్నలిస్టులుగా పనిచేస్తూ నిరుపేదలుగా ఉన్న జర్నలిస్టులను ప్రభుత్వం గుర్తించి డబల్ రూములలో స్థానం కల్పించి అక్రిడేషన్ హెల్త్ కార్డులను తక్షణమే మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తోరూర్ వర్కింగ్ జర్నలిస్టులు దేవరకొండ కృష్ణ ప్రసాద్, జి. వినోద్ రెడ్డి, సాదు సుమన్ ఇమ్మడి రాంబాబు, సదాశివరావు, పంతం సురేందర్ మహమ్మద్ అమీర్ పెందోట కిషన్ రావు ఆకుతోట యాకయ్య,వెల్దూరి పూర్ణ రామచందర్ రాయిశెట్టి ఉపేందర్ పెద్ది కార్తీక్, యశ్వంత్ వేల్పుల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

- మాటేడు గ్రామంలో రైతు రుణమాఫీ సంబరాలు
- హరీష్ రావు రాజీనామాకు సిద్ధమా
- సవాల్ విసిరిన పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి



**తొర్రూరు జులై 18 (వార్తా ప్రభ)** తొర్రూరు మండలం మటెడు గ్రామంలో రైతు వేదికలో ఏర్పాటు చేసిన రైతు రుణమాఫీ సంబరాల్లో పాల్గొన్న పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి నీ డీజే సప్పులతో, బాణసంచాలతో, ఎడ్ల బండ్ల ర్యాలీతో, రైతుల ఆనందకేరింతలతో, మటెడు గ్రామంలో అంబరానంటిన రైతు రుణమాఫీ సంబరాలు రైతును రాజును చెయ్యడమే మా ప్రభుత్వ లక్ష్యం, లక్షల మంది రైతుల కండ్లల్లో ఆనందం చూస్తున్నాం, పేదల ప్రభుత్వం మన కాంగ్రెస్ ప్రభుత్వం, ఇచ్చిన మాట నిలుబెట్టుకున్న ఏకైక ప్రభుత్వం, మన కాంగ్రెస్ ప్రభుత్వం, ఎమ్మెల్యే యశస్విని ఝాన్సి రెడ్డి ప్రతిపక్ష పార్టీలు సైతం హర్షిస్తున్న రోజు, మాజీ మంత్రి హరీష్ రావు రాజీనామాకు సిద్దంగా ఉండండి పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సి రెడ్డి గారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సి రెడ్డి మాట్లాడుతూ రైతు సంక్షేమమే ద్యేయంగా పని చేస్తున్న ప్రభుత్వం దేశంలో ఒక్క కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని అన్నారు, రైతులకు ప్రభుత్వం పై నమ్మకం కలిగే విదంగా వ్యవహరిస్తున్నాం అని, ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంలో సంతోషంగా ఉన్నారని తెలిపారు.అర్హులైన రైతులందరికీ ఆగస్టు 15 వరకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేస్తుందని తెలిపారు, ప్రజాలతో ప్రభుత్వం అవలంబిస్తున్న తీరును చూసి ప్రతిపక్షాలు జీర్ణించుకోలేక పోతున్నారని అన్నారు.నేడు పాలకుర్తి నియోజకవర్గంలో 14,644 మంది లబ్ధిదారులకు 80, 65,68,872/– ఎనభై కోట్ల అరవై ఐదు లక్షల అరవై ఎనిమిది వేల ఎనిమిది వందల డెభై రెండు రూ రైతులకు రుణమాఫీ జరుగుతుంది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య , మరియు నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్యనాయకులు, అధికారులు, యువజన నాయకులు, సోషల్ మీడియా నాయకులు, మహిళ నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.

## ప్రతీ రైతుకు రుణ విముక్తి చేయాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

### –టీపీసీసీ అధికార ప్రతినిధులు సత్యం శ్రీరంగం

**కూకట్ పల్లి, జులై 18(వార్తాప్రభ):**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని తెలంగాణ ప్రజా ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేస్తున్న సందర్భంగా గాంధీ భవన్ లో బాణసంచా కాల్చి, మిఠాయిలు పంచుకొని కాంగ్రెస్ శ్రేణులు భారీగా సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జ్ దీపాదాస్ మున్షి, ప్రచార కమిటీ చైర్మన్ మధు యాష్కీ గౌడ్, ఫిషేర్మెన్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్, డీసీసీ అధ్యక్షులు రోహిన్ రెడ్డి, టీపీసీసీ అధికార ప్రతినిధులు సత్యం శ్రీరంగం, కమల్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా గాంధీ భవన్ లో మీడియా సమావేశంలో సత్యం శ్రీరంగం మాట్లాడుతూ వరంగల్ డిక్లరేషన్ ద్వారా రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారు. ఆగష్టు 15 లోగా మాఫీ ప్రక్రియ పూర్తి చేస్తామని లోక్ సభ ఎన్నికల ప్రచారంలో రేవంత్ రెడ్డి మాట ఇచ్చారు. ఇచ్చిన మాట కట్టుబడి అమలు చేస్తున్నారని అన్నారు. రైతు రుణమాఫీ చేయాలంటే దమ్ము ధైర్యం కావాలని, అలాంటి ధైర్యం చేసిన రేవంత్ రెడ్డికి, అలాగే రైతులకు రుణమాఫీ చేసి రైతులకు వెన్నుదన్నుగా ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులకు అభినందనలు తెలిపారు. ప్రతీ రైతుకు రుణ విముక్తి చేయాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, ప్రతీ రైతు కుటుంబంలో ఆనందం వెల్లివిరియాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని, ఇంత పెద్ద ఎత్తున రుణమాఫీ జరిగిందని, లక్షల కుటుంబాలకి న్యాయం జరిగిందని, రైతులు ఇంత పెద్ద ఎత్తున పండుగ చేసుకోవడం అంటే మొదటిసారిగా చూస్తున్నామని అన్నారు. కెసిఆర్ హయాంలో రెండు లక్షల రుణమాఫీ అసాధ్యం అన్నాడు. అలాగే ఒక లక్ష రుణమాఫీకి రూ.19 వేల కోట్లు అవుతాయన్నారు. కానీ, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం దేశంలో ఏ రాష్ట్రం చేయని విధంగా ముప్పైవేల కోట్లతో రుణమాఫీ చేస్తుందని, దేశంలోనే తెలంగాణ చరిత్ర సృష్టిస్తుందని, అన్ని రాష్ట్రాలకు తెలంగాణ రాష్ట్రం ఆదర్శం కావాలని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల రుణమాఫీ చేస్తున్నటువంటి రాహుల్ గాంధీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డకి ధన్యవాదాలు తెలియచేసారు.



## ఐ.ఏ.యు.వై.ఏస్.ఏ ఆధ్వర్యంలో నోట్ బుక్స్ మరియు పెన్స్ ఉచిత పంపిణీ




**కైకలూరు జులై 18 (వార్తా ప్రభ)** ఇంటర్నేషనల్ ఓమౌజయా యునైటెడ్ యంగ్ స్టార్స్ అసోసియేషన్ (ఐ.ఏ.యు.వై.ఏస్.ఏ) స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో కైకలూరులోని వెలమపేట మండల పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు, పెన్నుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కైకలూరు సర్పంచ్ దానం మేరి నవరత్న కుమారి ముఖ్య అతిథిగా విచ్చేసి, సంస్థ వ్యవస్థాపకులు ఏస్.పి.మ్యాస్ట్రో వారి మార్గదర్శకత్వంలో, యువతకోసం వారు చేస్తున్న సేవలు అభినందనీయమని తెలిపారు. అనంతరం వారి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు తిరుమలరిషి, సభ్యులు వంశీ, హుస్సేన్ బాషా, సలహాదారు సత్యనారాయణ, వార్డ్ సభ్యులు గాలి బాబు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు దానం ప్రసాద్, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్లకు రూ. కనీస వేతనం రూ.18 వేలు ఇవ్వాలని డిమాండ్.

### ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కు వినతి పత్రం అందజేత



**కూకట్ పల్లి, జులై 18 (వార్తాప్రభ):**కూకట్ పల్లి నియోజకవర్గం ఆశావర్కర్లు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును కలిసి తమ సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు ఎదుర్కొంటున్న సమస్యలను డిమాండ్లను కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గడిచిన ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కూడా నెరవేర్చడం లేదని ఆశా వర్కర్లు పేర్కొన్నారు. ఆశా వర్కర్లు సమస్యలను విని స్పందించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణా రావు రాష్ట్రంలోని ఆశా వర్కర్లు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించేందుకు అవసరమైతే బిఆర్ఎస్ పార్టీ తరపున అసెంబ్లీలో చర్చించి తగిన న్యాయం జరిగేలా చూస్తామని, ఆశా వర్కర్ల సమస్యలను మాజీ మంత్రివర్యాలు హరిష్ రావు దృష్టికి తీసుకువెళ్లి అసెంబ్లీలో ప్రస్తావిస్తామని హామీ ఇచ్చారు. ఈ మేరకు ఆశా వర్కర్ల సమస్యలపై స్పందించాలని రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వాన్ని నిలదీయాలని కోరుతూ హరిషరావుకు లేఖ రాయడంతో పాటు నేరుగా లేఖను అందజేశారు.

## ఘనంగా శేరి సతీష్ రెడ్డి జన్మదిన వేడుకలు.

### విద్యార్థులకు నోటుబుక్కుల పంపిణీ కాంగ్రెస్ సీనియర్ నేత సంజీవరావు



**కూకట్ పల్లి,జులై 18(వార్తాప్రభ):**కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి జన్మదిన సందర్భంగా బాలానగర్ డివిజన్ ఏ రి ది. లో ని ఇందిరానగర్ కేకును కట్ చేసి అనంతరం చర్చి స్కూల్ లోని ని ం ౦ ే ప ద ్ వి ద్యా ర ్ధ ల కు ం చిన్నారులు విద్యార్థులకు పెన్ పెన్సిళ్లు నోటుబుక్కులు పుస్తకాలు పెన్నులు మరియు పెన్సిళ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ సీనియర్ నాయకులు జి. సంజీవరావు పాల్గొని ఎన్నికల సమయాలలో ఆరు గ్యారెంటీ లతోపాటు, రైతు రుణమాఫీ చేస్తానని హామీ నిలబెట్టుకున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిలబెట్టుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలానగర్ 120 డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ మట్టే ప్రసన్నకుమార్,అస్లాం,మద్దూరి రాము,బాలరాజు,కుమార్, బాలరాజు, శ్రీను, నరేష్, ఇందిరానగర్ సీనియర్ నాయకులు చెన్నయ్య, సురేందర్, బాలరాజు, శంకర్ గౌడ్, ప్రకాష్, సోను, రాజు, మహేష్, శివ, మిట్టగడప శంకర్, నాగరాజు, కరుణాకర్, పానుగంటి బాలరాజు, జగన్, అతపు బాలరాజు, శివ నారాయణ, శాంతయ్య, పొలార్డ్, భవాని, రవి మరియు రాములు, తదితరులు పాల్గొన్నారు.

## ఏ కన్వెన్షన్ హాల్లో 22 వరకు ఇండియన్ సిల్క్ గ్యాలరీస్ ఎగ్జిబిషన్



**విజయవాడ: జూలై 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఇండియన్ సిల్క్ గ్యాలరీస్ ఓపెనింగ్ కి ముఖ్య అతిథిగా విచ్చేసి మాజీ జెడ్పీ చైర్మన్ గద్దె అనురాధ రిబ్బన్ కట్ చేశారు. ఇండియన్ సిల్క్ గ్యాలరీస్ ఆధ్వర్యంలో గత మూడు సంవత్సరాలుగా ఏర్పాటు చేస్తున్నారు. మొట్ట మొదటిసారిగా విజయవాడ సిటీలో బందర్ రోడ్ ఏ కన్వెన్షన్ హాల్లో 14 రాష్ట్రాల నుంచి విధానమైన రకాల మాన్యువల్ సిల్క్ హ్యాండ్లూమ్ సిల్క్ బెనారస్ చందేరి కాంచీపురం బెంగాలీ క్రేప్ ఉప్పాడ జిందల్స్ కూటంపల్లి ఇక్కట్ శారీస్ గద్వాల్ నారాయణపేట్ వెస్ట్ బెంగాల్ ఎంబ్రాయిడింగ్ సారీస్ వివర్స్ వచ్చి మాన్యువల్ ప్రైస్ లోనే అందించడం జరుగుతుందని, హ్యాండ్లూమ్ సిల్క్ కలిసి ఉన్న సారీస్ మాత్రమే ఇక్కడ దొరుకుతాయన్నారు.బెనారస్ చీరలు దొరుకుతాయని, బేవర్స్ కూడా 20% డిస్కౌంట్ ఇస్తున్నామని తెలిపారు. ఈ ప్రదర్శన ఈనెల 22 వరకు జరుగుతుందని, కావున ఈ అవకాశాన్ని విజయవాడ నగర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలనిగద్దె అనురాధ, నిర్వాహకులు ఎర్రం శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో వస్త్ర ప్రేమికులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదకర స్థితిలో రామరాజు ఛానల్ వంతెన

● నిత్యం వేలాది వెహికల్స్ ప్రయాణం ● భయం గుప్పెట్లో వాహనదారులు



**పెడన,జూలై 18 (వార్తాప్రభ) :** మచిలీపట్నం- గుడివాడ ప్రధాన రహదారి పెడన పట్టణ పరిధిలో ఉన్న రామరాజు ఛానల్ (బల్లకట్టు కాలవ) వంతెన శిధిలావస్థకు చేరింది. నిత్యం ఈ వంతెనపై వేలాది వాహనాలు వెళ్తుంటాయి.వంతెన సైడ్ వాల్ కొంతమేర పడిపోయి బ్రిడ్జి స్లాబ్ కూడా దెబ్బతిని బలహీనంగా ఉంది.ఇప్పటికే పలుమార్లు రిపేర్లు చేసిన ఈ వంతెన నిర్మాణం జరిగి కొన్ని దశాబ్దాలు అవుతుంది .శిధిలావస్థకు చేరి ప్రమాదకర స్థితిలో ఉన్న ఈ వంతెనను పూర్తిగా నిర్మూలించవలసిన అవసరం వుంది. ప్రమాదం జరిగే వరకు వేచి ఉండకుండా ముందుగానే తగు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. భారీ వాహనాలు బైపాస్ గుండా వెళుతున్నాయి కాబట్టి సరిపోయింది. లేకుంటే ఈ వంతెనకు ఎప్పుడో నూకలు చెల్లేవి అనడంలో సందేహం లేదు. కనుక సాధ్యమైనంత త్వరగా చర్యలు తీసుకొని కొత్త వంతెన నిర్మించి ప్రజల ప్రాణాలు కాపాడాలని ఆర్ అండ్ బి శాఖ అధికారులకు బందరు ఎంపీ వల్లభనేని బాలశౌరి శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ లకు కొల్లూరి చారిటబుల్ ట్రస్ట్ (కెసిపి) వ్యవస్థాపకులు సమాజ సేవకులు డా. కొల్లూరి చిన్నా విజ్ఞప్తి చేశారు.

# జిల్లాలో ప్రారంభమైన కుష్టు వ్యాధిగ్రస్తుల గుర్తింపు సర్వే



**మచిలీపట్నం,జూలై 18 (వార్తాప్రభ) :** జిల్లాలో కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తించే కార్యక్రమం గురువారం నుంచి ప్రారంభమైంది. ప్రాథమిక దశలోనే గుర్తించుటకు జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారిని డాక్టర్ జి గీతాబాయి అధ్యక్షతన జిల్లా లెప్రసీ నియంత్రణ అధికారి డా. వెంకట్రావు పర్యవేక్షణలో వైద్యాధికారులు ఆరోగ్య కేంద్ర నోడల్ అధికారులు ద్వారా క్షేత్రస్థాయి సిబ్బందికి లెప్రసీ కేస్ డిటెక్షన్ క్యాంపెయిన్ పై శిక్షణ కార్యక్రమం నుపూర్తిచేసి సర్వే నిర్వహించుటకు ఆశా కార్యకర్త మగ వాలంటీర్ ను గ్రూపు సభ్యులుగా ఏర్పాటు చేసుకొని కుటుంబ సర్వే కార్యక్రమాన్ని ప్రారంభించినారు. ఈ సందర్భంగా మచిలీపట్నంలోని నారాయణపురం పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ టి సిహెచ్ వి వీరేంద్రనాథ్ మాట్లాడుతూ ఈ ఎల్ .సి. డి .సి .కార్యక్రమం నేటి నుండి 14 రోజుల పాటు క్షేత్రస్థాయి ఆరోగ్య సిబ్బంది టీం సభ్యులుగా ఏర్పడి గృహ దర్శనములు ద్వారా కుటుంబ సభ్యులలో ఎవరైనా వ్యాధిగ్రస్తులు ఉన్న ఎడల గుర్తించి తెలియజేయడం జరుగుతుంది .ఈ కుష్టి వ్యాధి యొక్క ప్రధాన లక్షణాలు చర్మంపై స్పర్శ లేని రాగి రంగు గల మచ్చలు మరియు చర్మం పొడిగా ఉండటం కనుబొమ్మలు మరియు కనురెప్పల వెంట్రుకలు రాలిపోవడం కనురెప్పలు మూతపడకపోవడం మందమైనా మెరిసే జిడ్డు గల చర్మం చేతుల నుండి వస్తువులు జారిపోవడం అరిచేతులు అరికాళ్ళలో స్పర్శ కోల్పోవడం తెలియకుండానే చేతులు కాళ్లలో బొబ్బలు రావడం చేతి వేళ్ళు కాలి వేళ్ళు వంకర్లు తిరిగి అంగవైకల్యం రావటం కాళ్లకు చెప్పులు జారిపోవుట కాళీ పాదము క్రిందికి పడిపోవడం మరియు నడకలో మార్పు, పాదాలు వాపు చల్లని లేదా వేడి వస్తువులు స్పర్శ తెలియక పోవడం మొదలైన అనుమానిత లక్షణాలు ఉన్న ఎడల మీ ఇంటి వద్దకు వచ్చినటువంటి క్షేత్రస్థాయి సిబ్బంది కి తెలియజేసిన వారివివరాలను ఏఎన్ఎం లాగిన్ ద్వారా వైద్యాధికారికి తెలియజేస్తూ సదరు వ్యక్తికి సంబంధించిన పూర్తి వివరాలతో రిఫరల్ స్లిప్పును వైద్యాధికారి వద్దకు పంపించడం జరుగుతుంది. తదుపరి వైద్యాధికారి వ్యాధిగ్రస్తునికి సంబంధించిన లక్షణాలను బట్టి వ్యాధి నిర్ధారణ చేసి మల్టీ డ్రగ్ తెరఫీ మందులను వైద్య సిబ్బంది ద్వారా ఉచితంగా అందించటం జరుగుతుంది. వ్యాధి చికిత్స కాలమందు ఆరోగ్య సిబ్బంది పర్యవేక్షణ తప్పనిసరిగా ఉంటుంది. ప్రజలందరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఇలాంటి లక్షణాలు ఉన్నవారు పరీక్ష చేయించుకొని వ్యాధి నిర్ధారణ చేయించుకోవలసినదిగా వైద్యాధికారి ప్రజలను కోరినారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆరోగ్య విద్య మరియు విస్తరణాధికారి బి. శివసాంబిరెడ్డి ,కే స్వర్ణకుమారి ఏ.ఎన్.ఎం జి .రఘు శ్యాంబాబు ల్యాబ్ టెక్నీషియన్ వై. శివసుధ ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు .

# శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం హుండిల ఆదాయం లెక్కింపు



**హనుమాన్ జంక్షన్,జూలై 18 (వార్తాప్రభ) :** హనుమాన్ జంక్షన్ లోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం హుండిలను గురువారం లెక్కించగ 1,24,153 లక్షల రూపాయలు తో పాటు 10 డాలర్లు వచ్చినట్లు దేవాలయ ఇఓ యార్లగడ్డ శ్రీనివాస్ తెలిపారు. ఇది మూడు నెలల 20 రోజుల ఆదాయమని చెప్పారు. ఈ లెక్కింపు కార్యక్రమంలో ఫౌండర్ ట్రస్టీలు కాకాని బాబు అరుణ, తవ్వా పూర్ణ, తో పాటు ఎన్ రంగబాబు, ఆరేపల్లి ప్రసాద్, సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు. ఈ లెక్కింపు కార్యక్రమాన్ని దేవాదాయ ధర్మాదాయ శాఖ గన్నవరం ఇన్స్పెక్టర్ ఉయ్యూరు సుధాకర్ పర్యవేక్షించారు.

# పీర్ల పండగలో దళితులపై దాడులు



**ఎమ్మిగనూరు,జూలై 18 (వార్తాప్రభ) :** కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు నియోజకవర్గంలో కోటేకల్ గ్రామంలో నిన్న పీర్ల పండగ సందర్భంగా దళితుల సావుసోను ఆడారని గ్రామంలో ఉన్నటువంటి బీసీ కులాలకు చెందిన వారు దాడి చేయడం చాలా దారుణమని కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు దేవసహాయం అన్నారు. ప్రపంచ దేశాలు అభివృద్ధి చేస్తున్న గ్రామీణ ప్రాంతాలలో మాత్రం కుల వ్యవస్థ అలానే కొనసాగుతుందని ఇంకా పూర్తిగా పోలేదని పేరుకు మాత్రమే నాయకులు, అధికారులైనా కుల వ్యవస్థ పోయింది అని చెప్పడం తప్ప కిందిస్థాయిలో పూర్తిగా నిర్మించడంలో విఫలమయ్యారని అన్నారు. దానికి నిదర్శనం అన్ని కులాలు జరుపుకుంటారని అలాంటి పీర్ల పండుగలో దళిత కులానికి చెందిన వారిని తీవ్రంగా కొట్టడం దుర్భాషలాడడం చూస్తుంటే మనం ఇలాంటి సమజంలోనేనా మనం ఉన్నది అని ఆలోచించుకోవాల్సిన పరిస్థితి ఉందన్నారు. ఇప్పటికైనా అధికారులు తక్షణమే స్పందించి ఈ ఘటన పాల్పడిన వారిని తక్షణ అరెస్టు చేయాలని లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు సుమల అంతోని, రాజు గుండప్ప, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# తుమ్మలరామస్వామి(బాబు) ఆధ్వర్యంలో పండుగలా చేపట్టిన జనసేన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం

● జిల్లా అధ్యక్షులు చేతుల మీదుగా సభ్యత్వం తీసుకున్న సీనియర్ జర్నలిస్టు చినబాబు





**పెద్దాపురం,జూలై 18 (వార్తాప్రభ) :** కాకినాడ జిల్లా పెద్దాపురం జనసేన పార్టీ కార్యాలయంలో ఆపార్టీ జిల్లా అధ్యక్షులు తుమ్మల రామస్వామి(బాబు) ఆధ్వర్యంలో పార్టీ సభ్యత్వ కార్యక్రమం బాణాసంచా కాల్పులు,టీన్మార్ డప్పుల మోతలతో ముఖ్య నాయకులు,జనసైనికులు, వీర మహిళలు ప్రజలు మధ్య కోలాహలంగా జరిగింది. సభ్యత్వ నమోదుకు ప్రజల నుండి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు తుమ్మల బాబు మీడియాతో మాట్లాడుతూ...ప్రజలు ఉత్సాహం,పవన్ కళ్యాణ్ పై అభిమానం,నమ్మకంతో అనేక మంది స్వచ్ఛందంగా పార్టీ సభ్యత్వం తీసుకునేందుకు ముందుకు వస్తున్నారని,మా పెద్దాపురం నియోజకవర్గంలో సుమారు 15 వేల మందితో సభ్యత్వం నమోదు చేయించేందుకు 50 మంది పార్టీ అభిమానులతో ముందుకు సాగుతుందని, ఈ సభ్యత్వం పొందిన వారు జనసేన కుటుంబ సభ్యులని కులమతాలకు అతీతంగా పార్టీ కార్య కర్తలకు ఏదైనా ఆపద జరిగి వారు మరణించినట్లు అయితే వారి కుటుంబానికి కొంత చేదోడుగా పార్టీ తరుపున రూ.5 లక్షల బీమా ఏర్పాటు చేస్తుందని,అలాగే ఏదైనా ప్రమాదంలో తీవ్ర గాయాలు కలిగి ఆసుపత్రిలో చేరి చికిత్స పొందే వారికి వైద్య ఖర్చులకు రూ.50 వేలు ఆర్థిక సహాయం అందించేందుకు పార్టీ సహరిస్తున్నదని, తెలిపారు. ప్రతి ఒక్కరు కూడా పవన్ కళ్యాణ్ ఆలోచన విధానం,భావజాలం, సేవ గుణంతో ముందుకు సాగాలని ఆయన కోరారు. ఎంతో ఉత్సాహంగా సాగుతున్న ఈ సభ్యత నమోదు కార్యక్రమంలో పనిచేసే జనసైనికులను ప్రోత్సహించేందుకు అత్యధిక సభ్యత్వాలు నమోదు చేయించిన వారికి మొదటి ప్రోత్సాహకంగా రూ.10వేలు, రెండు ప్రోత్సాహకంగా రూ.5 వేలు, 3 వ స్థానం వారికి రూ.2,500 తన సొంత నగదును బహుమతిగా ఇవ్వడం జరుగుతుందని తుమ్మల బాబు ప్రకటించారు. అదేవిధంగా జిల్లా సభ్యత్వం నమోదులో కూడా చేసిన వారికి తన సొంతం ప్రోత్సాహకాలు ఇస్తానని అన్నారు. ఇది కేవలం పార్టీ కోసం కష్టపడి పనిచేసే వారికి గుర్తింపు మాత్రమే నని, ఏమాత్రం ఎవరికి ఎవరు పోటీ కాదని తెలిపారు. ఈ సందర్భంగా గత ఎన్నికల్లో జనసేన పార్టీ గెలుపు కోసం పనిచేసిన సీనియర్ జర్నలిస్టు జనసేన చినబాబు,మరి కొందరు ముఖ్యలు జిల్లా అధ్యక్షులు తుమ్మల బాబు చేతుల మీదుగా సభ్యత్వం తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ ప్రముఖులు పొలమశెట్టి సత్తిబాబు, కఠారి శ్రీను,పిట్టా జానకీరామారావు,కొప్పిరెడ్డి నాగబాబు,సీనియర్ జర్నలిస్టు జనసేన చినబాబు, మంచం సాయి బాబు,దొమ్మేటి శ్రీను, రాజల శ్రీను,గూగుని శెట్టి బున్ని, నున్న భాస్కర్ రావు,మాదిరెడ్డి శేఖర్, వీర మహిళలు పెంకే వెంకట లక్ష్మీ,త్రిపుర గిరి చంద్రముఖి,ప్రశాంతి ఇంకా అనేకమంది జనసైనికులు,ప్రజల పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య సమరయోధులు ఉయ్యాలవాడ నరసింహారెడ్డిని ఆదర్శంగా తీసుకోవాలి

● కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ హబీబ్ ఖాన్ ● మొదటిసారి ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఏకపాత్రాభినయం నాటిక వేయడం ఆనందం ఉంది - బి యస్ నారాయణరెడ్డి



**గిద్దలూరు, జూలై 18 (వార్తాప్రభ) :** ప్రకాశం జిల్లా గిద్దలూరు మండలం కొత్తకోట గ్రామపంచాయతి లోని తాళ్లపల్లి గ్రామం నందు తొలి ఏకాదశి – పీర్ల పండుగ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా బుధవారం రాత్రి ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఏకపాత్రాభినయం పాత్రను ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి యస్ నారాయణరెడ్డి సంఘసేవకులు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఫౌండేషన్ వారు నటించారు అలాగే ముళ్లపాడు హైస్కూల్ విద్యార్థిని విద్యార్థుల చేత కోలాటం జానపద గేయాలకు నృత్యం చేశారు. కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ హబీబ్ ఖాన్ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమ–రయోధులు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి కొత్తకోట పంచాయతీలో ఉండి తాళ్లపల్లి గ్రామాం తో పాటు చుట్టూ గ్రామాల్లో తిరిగేవారన్నారు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి స్వాతంత్ర్య సంగ్రామానికి పది సంవత్సరాల ముందే తెల్లదొరలను తరిమి తరిమి వేటాడి నరికిన వ్యక్తి ఉయ్యాలవాడ నరసింహారెడ్డి అన్నారు అటువంటి వ్యక్తిని ప్రస్తుతం యువత ఆదర్శంగా తీసుకున్నట్లయితే ధైర్య సాహసాలతో పట్టుదలకు మారుపేరుగా అనుకున్నది సాధించే వరకు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి పేరు బాగా ఉపయోగపడుతుందన్నారు ఆంగ్లేయుల దౌర్జన్యాలు అఘాయిత్యాలు ఆకృత్యాలు చూడలేక ఉయ్యాలవాడ నరసింహారెడ్డి వారి మీద తిరుగుబాటు చేసి కొంత సైన్యాన్ని సేకరించి వారందరిచేత ఆంగ్లేయుల తలలు తెంచుతూ తరుముకున్నటువంటి రోజులు అని పూర్వపు పెద్దల ద్వారా తెలుసుకున్నామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో సమరసత ఫౌండేషన్ కడప జిల్లా కలసపాడు వారు దేమా పోతులూరి, గిద్దలూరు మండల టిడిపి పార్టీ అధ్యక్షులు మాజీ సర్పంచ్ మార్తాల సుబ్బారెడ్డి, విశ్రాంత ఉపాధ్యాయులు హుస్సేన్ ఖాన్, విశ్రాంత ఆర్మీ ఉద్యోగి యాసిన్ ఖాన్, పీర్ల పండుగ కమిటీ సభ్యులు హుసెనా, నాగూర్, రసూల్ ఖాన్, మజీద్ ఖాన్, మొహిద్దిన్, వందలాది మంది గ్రామస్తులు పాల్గొన్నారు.

# 20న ఉపాధి కల్పన శాఖ ఆధ్వర్యంలో మినీ జాబ్ మేళా



**మచిలీపట్నం,జూలై 18 (వార్తాప్రభ) :** ఈ నెల 20వ తేదీన అనగా శనివారం నాడు ఓల్డ్ రైల్వేస్టేషన్ రోడ్డులో ఉన్న శ్రీ పట్టాభి మెమోరియల్ ట్రైనింగ్ సెంటర్ – ఆర్ఎస్ఈటీఐ (రూరల్ సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్) నందు జిల్లా ఉపాధి కల్పన శాఖ జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో మినీ బాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి దేవరపల్లి విక్టర్ బాబు ఒక ప్రకటన లో తెలియజేశారు. ఈ జాబ్ మేళా ను ఉమ్మడి కృష్ణ జిల్లా నిరుద్యోగ యువతీ, యువకులు సద్వినియోగపరుచుకోవాలని ఆయన కోరారు. ఈ మినీ జాబ్ మేళా కార్యక్రమంలో మెడ్ ప్లస్ రవి కన్స్ట్రక్షన్ కోటక్ బ్యాంక్ టెక్రో టాస్క్ ఓజోన్ సెక్యూరిటీ శ్రీ రామ్ ఫైనాన్స్ తదితర కంపెనీల్లో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్టుగా తెలిపారు. జిల్లాలోని పదవ తరగతి ఐటిఐ డిప్లమా మరియు ఏదైనా డిగ్రీ పూర్తి చేసిన 18 సంవత్సరాల నుండి 30 సంవత్సరాల లోపు నిరుద్యోగుల పూర్తి బయోడేటా ధృవ పత్రాలు జిరాక్స్ కాపీలు ఆధార్ కార్డుతో నేరుగా ఇంటర్వ్యూలకు హాజరుకావాలని తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు 12 వేల నుండి 20వేల వరకు వేతనం లభిస్తుందని తెలియజేశారు. ఆసక్తి గల అభ్యర్థులు www.ncs.gov.in వెబ్ సైట్ లో వివరములు నమోదు చేసుకోగలరు.ఇతర వివరములకు 8142416211(వాట్సప్ కాల్ మాత్రమే)నెంబర్ ను సంప్రదించవచ్చని తెలిపారు.

# రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయి - వైసీపీ నగర అధ్యక్షులు మల్లాది విష్ణు



**విజయవాడ,జూలై 18 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో గత నెలన్నర రోజులుగా శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని విజయవాడ వైసీపీ నగర అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు ఆరోపించారు. వరుసగా జరుగుతున్న హత్యలు, అత్యాచారాలు, హింసాయుత ఘటనలే ఇందుకు నిదర్శనమని ఓ ప్రకటనలో తెలిపారు. వినుకొండలో నడిరోడ్డుపై వైసీపీ కార్యకర్త రషీద్ దారుణ హత్య తీవ్రంగా కలిచివేసిందని మల్లాది విష్ణు అన్నారు. రాష్ట్రంలో కూటమి తప్ప ఇతర పార్టీ శ్రేణులు రోడ్లపైన తిరగకూడదన్నట్లు వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల అవసరాలను గుర్తిస్తూ జవాబుదారీతనంగా ఉండాల్సిన ప్రభుత్వం.. ఇటువంటి వికృత చర్యలకు పాల్పడటం సిగ్గుచేటన్నారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు ఎక్కడా ఇటువంటి ఘటనలు జరిగిన దాఖలాలు లేవన్నారు. కానీ కూటమి ప్రభుత్వంలో రక్షణగా నిలవాల్సిన పాలకులే నేరస్థుల అవతారమెత్తుతున్నారని నిప్పులు చెరిగారు. రెడ్ బుక్ రాజ్యాంగం అమలు చేస్తూ.. కక్ష సాధింపులతో తెలుగుదేశం గూండాలు అమాయకుల ప్రాణాలు బలిగొంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ఆటవిక పాలనలో చివరకు ప్రజాప్రతినిధులకే రక్షణ కరువైందని ఆరోపించారు. పుంగనూరులో ఎంపీ మిథున్ రెడ్డిపై దాడిని ఆయన తీవ్రంగా ఖండించారు. అలాగే హిందూపురం మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్‌ను చంపుతామని బెదిరించడం., జోగి రమేష్ ఇంటిపై అల్లరిమూకల దాడి., మాజీ మంత్రి కొడాలి నాని, గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీల ఇళ్లపై దాడులు.. ఇలా వైసీపీ నేతలే లక్ష్యంగా పచ్చ బ్యాచ్ లు దాడులు చేస్తున్నాయని ధ్వజమెత్తారు. వీటిపై కనీసం సమీక్ష చేసే సమయం కూడా ముఖ్యమంత్రికి లేదని మండిపడ్డారు. రాష్ట్రంలో జరుగుతున్న దారుణ మారణకాండపై ఇప్పటికైనా గవర్నర్, కేంద్ర హోం శాఖ జోక్యం చేసుకుని చర్యలు తీసుకోవాలని కోరారు.

**ప్రభుత్వ అసమర్థతతోనే మహిళలపై దాడులు..** రాష్ట్రంలో మహిళలపై పెచ్చరిల్లుతున్న అరాచకాలు, దాడులను అరికట్టడంలోనూ కూటమి ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని మల్లాది విష్ణు ఆరోపించారు. ఐదేళ్ల చిన్నారి నుంచి మహిళలపై రోజురోజుకు దాడులు పెరిగిపోతున్నాయని.. రాష్ట్రంలో ఎక్కడా మహిళలు స్వేచ్ఛగా తిరిగే పరిస్థితులు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి 8గంటలకు ఒక అత్యాచారం, రోజుకు 50 మంది మహిళలపై దాడులు జరుగుతున్నాయన్నారు. ముక్కుపచ్చలారని చిన్నారులను ఎత్తుకెళ్లి అత్యాచారాలు చేస్తున్నా ఈ ప్రభుత్వానికి చీమకుట్టినట్లుగా కూడా లేదని ధ్వజమెత్తారు. ముచ్చుమర్రి ఘటనే ఇందుకు నిదర్శనమన్నారు. ఇంటి నుంచి బయటకు వెళ్లిన ఆడపిల్ల క్షేమంగా తిరిగివస్తుందన్న నమ్మకం లేదంటే ముఖ్యమంత్రి చేతకానితనమే కారణమని ఆరోపించారు. ఆనాడు చంద్రబాబు పాలన ముగిసే నాటికి 2018 జాతీయ నేర నమోదు సంస్థ(ఎన్‌సీఆర్‌బీ)విడుదల చేసిన నివేదిక ప్రకారం మహిళలపై నేరాల్లో ఆంధ్రప్రదేశ్ దేశంలో 8వ స్థానంలో ఉందని గుర్తుచేశారు. అటువంటి భయానక పాలనను బాబు మరలా తీసుకువస్తున్నారని వ్యాఖ్యానించారు. హోంమంత్రి సొంత జిల్లాలో మైనర్ బాలిక బద్ది దర్శిని(13) హత్య, విజయవాడ బృందావన్ కాలనీలో ప్రేమోన్మాది ఘాతుకం, విశాఖ మధురవాడలో ఐదేళ్ల బాలికపై లైంగికదాడి, పాడేరులో ఆరేళ్ల చిన్నారిపై సామూహిక అత్యాచారం, అనకాపల్లిలోనూ మరో ప్రేమోన్మాదం, ఆదోనిలో ట్రాక్టర్ తో ఢీకొట్టి దళిత మహిళ గుండమ్మ హత్య, గుంటూరు జిల్లాలో దళిత బాలిక(13)పై అత్యాచార ఘటనలు నిత్యకృత్యమైనా ప్రభుత్వంలో చలనం లేకపోవడం బాధాకరమన్నారు. స్వయంగా టీడీపీ నాయకులు, కార్యకర్తలే కొన్ని కేసుల్లో ప్రధాన నిందితులుగా ఉన్నారని మండిపడ్డారు. హోంమంత్రి వంగలపూడి అనిత సొంత నియోజకవర్గంలోని కోటవురట్లలో తమ స్థలాన్ని కబ్జా చేస్తున్న వారిని అడ్డుకున్నందుకు ఇద్దరు యువతులపై టీడీపీ నాయకులు దాడిచేసి దుస్తులు చింపి, వారిని జుట్టుపట్టుకుని రోడ్డుపైన ఈడ్చుకెళ్లిన దారుణ ఘటనలు చోటు చేసుకున్నాయన్నారు. అయినా మహిళలపై జరుగుతున్న దాడులపై ఇప్పటికీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఒక్కసారి కూడా స్పందించలేదని మల్లాది విష్ణు ఆరోపించారు. ఘటనలపై హోంమంత్రిని ప్రశ్నిస్తే విచారణ జరుపుతామని చేతులు దులుపుకుంటున్నారు తప్ప బాధితురాలికి మాత్రం న్యాయం జరగడం లేదన్నారు. ఘటన జరిగినప్పుడు ఒక స్టేట్ మెంట్ ఇచ్చేసి, ఎంతో కొంత ఆర్థిక సాయం చేసేస్తే సరిపోతుందా..? తల్లిదండ్రుల కడుపుకోతకు వెలకట్టగలరా..? అని ఆవేదన వ్యక్తం చేశారు. ఘటన జరిగినప్పుడు హడావుడి చేయడంలో ఉన్న చిత్తశుద్ధి, శ్రద్ధ.. నేరస్తులను శిక్షించడంలోనూ చూపాలని డిమాండ్ చేశారు. లేదంటే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజాపోరాటాలకు సిద్ధమవుతుందని ఈ సందర్భంగా హెచ్చరించారు.





ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ సంక్షేమం మరియు చేనేత, జౌళి శాఖ మంత్రి సబిత ను సెక్రటేరియట్ లోని వారి కార్యాలయంలో కలిసి అభినందిస్తున్న హైదరాబాద్ నుంచి వచ్చిన యాదవ నాయకులు నోముల సైదులు యాదవ్, భాను యాదవ్, లింగస్వామి యాదవ్, అక్షయ యాదవ్ తదితరులు
–విజయవాడ,జూలై 18 (వార్తాప్రభ) :

# అధికారం ఉన్నా లేకున్నా ప్రజా సేవలోనే - వైసీపీ నాయకుడు సతీష్



**విస్సన్నపేట,జూలై 18 (వార్తాప్రభ) :** అధికారం ఉన్నా లేకున్నా ప్రజాసేవలోనే ఉంటానని ఆరోగ్యంగా ఉంటేనే అందరూ సంతోషంగా ఉండాలని ఎన్టీఆర్ కాలనీకి చెందిన వైసిపి నాయకులు సతీష్ మీడియా సమావేశంలో తెలియజేశారు. వైసిపి సీనియర్ నాయకులు మద్ది రెడ్డి సూర్యనారాయణ రెడ్డి ,జడ్పిటిసి సభ్యులు భీమిరెడ్డి లోకేశ్వర రెడ్డి, ఎంపీపీ పిఎం వనజాక్షి రాజేష్ ,గ్రామ సర్పంచ్ సాదుపాటి నాగమల్లేశ్వరి కోటేశ్వరరావు , ఉపసర్పంచ్ మందపాటి సత్యనారాయణ రెడ్డి ,పట్టణ పార్టీ అధ్యక్షులు ఎన్ వి కుటుంబరావు ఆదేశాలతో తాము ఎప్పుడూ ప్రజాసేవకు అందుబాటులో ఉంటామన్నారు. ఎడతెరప లేకుండా పడుతున్న వర్షాల కారణంగా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచే లక్ష్యంగా ప్రతి వీధిలో బ్లీచింగ్ చల్లిస్తున్నామని మురుగునీరు నిలిచే ప్రాంతాలలో ఆయిల్ బాల్స్ వేయిస్తున్నామని చెప్పారు.

# ద్విచక్ర వాహనదారులకు రక్షణ కవచంగా హెల్మెట్...!



**కోడూరు,జూలై 18 (వార్తాప్రభ) :** ద్విచక్ర వాహనదారులకు రక్షణ కవచంగా హెల్మెట్ నిలుస్తుందని కోడూరు ఎస్సై శిరీష పేర్కొన్నారు. గురువారం కోడూరు గ్రామంలోని కోట రాఘవయ్య కళాశాలలో విద్యార్థులకు హెల్మెట్ ధరించడం పై ఆమె అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మైనర్లు ద్విచక్ర వాహనాలు నడపరాదని, మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సూచించారు. లైసెన్స్ ఉన్న వారే వాహనాలు నడపాలని తెలిపారు.

# పశువుల చావిడి కూలి ఎద్దు మృతి..!



**కోడూరు,జూలై 18 (వార్తాప్రభ) :** గాలి వానకు పశువుల చావిడి కుప్ప కూలి ఎద్దు మృతి చెందిన సంఘటన కోడూరు మండల పరిధిలోని మాచవరం గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన ముళ్ళపూడి వెంకటేశ్వరరావు పశువుల చావిడి బుధవారం రాత్రి వీచిన ఈదురు గాలులతో కురిసిన వర్షానికి కుప్ప కూలింది. రాత్రి సమయం కావటంతో ఎవరూ చూడపోవటంతో ఎద్దు మృతి చెందింది. చావడిలో ఉన్న మరొక ఎద్దు ,గేదెలు మృత్యువాత నుంచి బయటపడ్డాయి.

# కోడూరు గంగానమ్మకు ఆషాడ సారె సమర్పణ..!



**కోడూరు,జూలై 18 (వార్తాప్రభ) :** కోడూరు గ్రామంలో కొలిచిన వారికి కొంగుబంగారమై విరాజిల్లుతున్న శ్రీ గంగానమ్మ అమ్మవారికి ఆషాడ మాస సందర్భంగా ఇస్మాయిల్ బేగ్ పేట భక్తులు గురువారం ఆషాడ మాస సారే సమర్పించారు. ఇస్మాయిల్ బేగ్ పేట రామాలయం వద్ద నుంచి మేళతాళాలల మధ్య మురళీ కోలాటం చేస్తూ మహిళలు, వివిధ రకాల పువ్వులు, చీర ,గాజులు, పసుపు, కుంకుమలు, తీసుకువచ్చి అమ్మవారికి సమర్పించారు. ఈసందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు కొమ్మూరు శ్రీనివాస్ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం వద్ద ఏర్పాట్లను ఆలయ ధర్మకర్త కోట యుగంధర్ రావు పర్యవేక్షించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# పామ్ ఆయిల్ సాగుతో అధిక లాభాలు

● పి.బాలాజీ కుమార్ ఆయిల్ పామ్ పంట సాగు రైతులకు అవగాహన





**జి.కొండూరు,జూలై 18 (వార్తాప్రభ) :** పామ్ ఆయిల్ సాగుతో రైతులు అధిక లాభాలు పొందవచ్చని జిల్లా ఉద్యాన అధికారి పి.బాలాజీ కుమార్ అన్నారు.మండలంలోని చిన నందిగామ గ్రామంలో ఉద్యాన శాఖ మరియు పతంజలి ఫుడ్స్ సంయుక్తా ఆధ్వర్యంలో సోమవారం పామ్ ఆయిల్ రైతులకు అవగాహనా సదస్సు, శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.ఈ సదస్సు కు కొత్తగా పామ్ ఆయిల్ సాగుచేయద ల్సిన,సాగు చేపట్టిన రైతులు హాజర య్యారు.ఈ సందర్భం గా డిహెచ్ఓ బాలాజీ కుమార్ మాట్లాడుతూ ఆయిల్ పామ్ తోటలకు చీడపీడలు సోకే ఆస్కారం తక్కువ అన్నారు.మొక్కలు నాటిన నాలుగేళ్ల అనంతరం ఏటా ఎకరానికి 8 నుంచి 12టన్నుల ఆయిల్ పామ్ కాయల దిగుబడి వస్తాయన్నారు. ఉద్యాన శాఖ నుంచి సాగుకు అందిస్తున్న రాయితీ వివరాలను రైతులకు వివరించారు.హెక్టార్ కు 143 మొక్కలు పెట్టాలని ఈ మొక్కలకు మొదటి సంవత్సరం రూ.29000 ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. మొదటి 4 సంవత్సరాల మెయింటెనెన్స్ కోసం సంవత్సరానికి రూ.5250 లు చొప్పున మొత్తం రూ.11000 అందించడం జరుగుతుందన్నారు. అలాగే రైతు అంతర పంట వేసుకొని తగిన పత్రాలు సమర్పించినట్లయితే మొదటి 4 సంవత్సరాలు హెక్టార్ కు రూ .5250 చొప్పున రూ.11000 అందుతుందనీ మొత్తంగా రూ. 71000 ల వరకు రైతు కు అందించడుతుందని పేర్కొన్నారు.ఒక్కసారి మొక్కలు నాటితే పంట మొదలైనప్పటి నుంచి 30ఏళ్ల పాటు రైతు దిగుబడి పొందుతాడన్నారు కేవలం నీరు పెట్టి పైపాటు ఎరువులు వేస్తే సరిపోతుందన్నారు.మార్కెటింగ్కు దిగులుచెందాల్సిన అవసరం లేకుండా కంపెనీ వారే పంటను కొంటారన్నారు. పతంజలి ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఏజిఎం శరత్ రైతులకు ఆయిల్ పామ్ సాగుకు సంబంధించి కొన్ని సూచనలు సలహాలు ఇచ్చారు.కంపెనీ నుంచి రైతు లకు అందించే సహాయ సహకారా లు గురించి తెలియజేశారు.అయితే పామ్ ఆయిల్ మొక్కల గెలలు తెంపే కూలీలు తమకు ఇన్సూరెన్స్ కల్పించా ల్సిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో ఉద్యాన అధికారిణి వి. నీలిమ, చిన నందిగామ మాజీ సర్పంచ్ ఉప్పు నాగరాజు, డి. బుల్లిబాబు, రైతులు పాల్గొన్నారు.

# గుడివాడలో అమృత్ స్కీం ఫేజ్ - 2లో ఏర్పాటుచేసిన పైప్ లైన్లలో త్రాగునీరు అందించేందుకు చర్యలు: ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

● ప్రధాన పైప్ లైన్ కు కనెక్షన్ ఇవ్వకుండా ఇంటింటికి కులాయి ఇస్తే ఏం లాభం..

గత ప్రభుత్వ పెద్దల బాధ్యతారాహిత్యానికి నేటికీ ప్రజలకు కష్టాలు..



**గుడివాడ,జూలై 18 (వార్తాప్రభ) :** గుడివాడ పబ్లిక్ హెల్త్, వాటర్ వర్క్స్ అధికారులతో ఏలూరు రోడ్డులోని తన కార్యాలయంలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము సమావేశమయ్యారు. ఈ సందర్భంగా అమృత్ ఫేజ్ 2 లో భాగంగా ఏర్పాటు చేసిన ఇంటింటికి కులాయి పనులపై ఎమ్మెల్యే రాము సమీక్షించారు. సమావేశంలో పాల్గొన్న పబ్లిక్ హెల్త్ డి.ఈ పాండురంగ, కాంట్రాక్టు సంస్థ ప్రతినిధులు పనుల వివరాలను ఎమ్మెల్యే రాముకు వివరించారు. ఇంటింటికి కులాయి ఏర్పాటు చేసి ఏళ్ళు గడుస్తున్న.. నేటికీ త్రాగునీరు ఎందుకు సరఫరా చేయలేకపోతున్నారం టూ అధికారులను ఎమ్మెల్యే రాము ప్రశ్నించారు. హెడ్ వాటర్ వర్క్స్ ప్రధాన పైప్ లైన్ కు, అమృత్ పైప్ లైన్ అనుసంధానం చెయ్యకుండా.. ఇంటింటికి కుళాయి కనెక్షన్ ఇవ్వడం వల్ల త్రాగునీరు సరఫరా కానీ ట్యాప్ ల వల్ల ప్రజలకు ఏం ఉపయోగం ఉంటుందని.. అధికారుల నిర్లక్ష్యానికి ఎమ్మెల్యే రాము మండిపడ్డారు. మున్సిపల్ వాటర్ వర్క్స్ అధికారులతో మాట్లాడిన ఎమ్మెల్యే రాము ఫేజ్ 2లో భాగంగా ఏర్పాటు చేసిన ప్రతి కులాయి ద్వారా తాగునీరు సరఫరా అయ్యేలా.. అమృత్ పైప్ లైన్ ను, హెడ్ వాటర్ వర్క్స్ ప్రధాన పైప్ లైన్ కు అనుసంధానం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ గత ప్రభుత్వ పెద్దల నిర్లక్ష్య ఫలితంగా నేటికీ ప్రజలు అనేక కష్టాలు అనుభవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నీరు సరఫరా కాకుండా కేవలం పైప్ లైన్ కనెక్షన్ల ను ఇవ్వడం వల్ల అవి ఎవరికి ఉపయోగం లేకుండా పోతున్నాయని ఎమ్మెల్యే రాము మండిపడ్డారు. సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి అమృత్ కులాయిల్లో త్రాగునీటి సరఫరాకు చర్యలు తీసుకున్నామని ఆయన పేర్కొన్నారు. అతి త్వరలో మున్సిపల్ పాతపంపుల చెరువు గండి పూడ్చివేత, రివిట్మెంట్ ఆధునీకరణ పనులు జరుగుతాయని ఎమ్మెల్యే రాము వెల్లడించారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, మున్సిపల్ వాటర్ వర్క్స్ ఏ.ఈ. ప్రభాకర్, అమృత్ ఫేజ్ 2 కాంట్రాక్ట్ సంస్థ ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మైనర్ బాలిక "వాసంతి"ని హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి



**ఎమ్మిగనూరు,జూలై 18 (వార్తాప్రభ) :** నంద్యాల జిల్లా పగిడ్యాల మండలం ముచ్చుమర్రి గ్రామానికి చెందిన మైనర్ బాలిక వాసంతిని హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ.. ఆ చిన్నారి కుటుంబానికి మనోధైర్యాన్ని కల్పించుటకై ఎమ్మిగనూరు మానవతావాదుల జె . ఏ.సి. నాయకులు గణేష్,యాపిలయ్య, షబ్బీర్, రజాక్,రంగన్న,వీరేష్ యాదవ్ ల ఆధ్వర్యంలో పట్టణంలోని వివిధ ప్రజా సంఘాలు, జర్నలిస్ట్ సంఘాలు, విద్యార్థి,యువజన సంఘాలు,బీఎస్పీ- వామపక్ష పార్టీలు,మైనార్టీ సంఘాలు మరియు విద్యార్థినీలతో కలిసి ఆ చిన్నారికి సంఘీభావంగా పట్టణంలోని మునిసి పల్ ఆఫీస్ దగ్గర నుండి వై.ఎస్.ఆర్. సర్కిల్ మీదుగా బయలుదేరి సోమప్ప సర్కిల్ నందు మానవహారంగా ఏర్పడి హత్య చేసిన నిందితులకు ప్రభుత్వం కఠిన శిక్షలు విధించాలని డిమాండ్ చేస్తూ.. నినదించడం జరిగింది. ఈ సందర్భంగా జె ఏ సి నాయకులు శ్రీనివాసుల నాయుడు, కొండయ్య, దేవేంద్ర బాబు,పంపన్నగౌడ్, మహే ంద్ర, రాముడు,రాజు,ఖాదర్,ఎర్రన్న, అనీఫ్ లు మాట్లాడుతూ వాసంతి హత్య జరిగి 12 రోజులు కావస్తున్న ఇంతవరకు ఆ చిన్నారి మృతదేహాన్నైనా కనిపెట్టలేకపోవడం శోచనీయమని అక్షేపిస్తూ.వెంటనే ఆ చిన్నారి మృతదేహాన్ని కనిపెట్టి వారి కుటుంబానికి అందజేయాలన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం ఆబాలిక మృతిపై సమగ్ర విచారణ జరిపి నిందితులకు "లై డిటెక్టర్" పరీక్షలు జరిపించి నిజాలను నిగ్గు తేల్చి నిందితులకు కఠిన శిక్ష విధించేలా చూడాలన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తగిన ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, అలాగే బాధిత కుటుంబానికి 25 లక్షల పరిహారంతో పాటు,ఒక ప్రభుత్వ ఉద్యోగం మరియు ఒక ఇల్లు వేరే ప్రాంతంలో ప్రభుత్వమే నిర్మించి సమాజంలో ఆ కుటుంబం గౌరవప్రదంగా జీవించేలా తగిన చర్యలు ప్రభుత్వం తీసుకోవాలని డిమాండ్ చేశారు.అనంతరం ఎమ్మార్వో ఆఫీస్ కు చేరుకుని ఆ మైనర్ బాలికకు సంబంధించిన వివిధ డిమాండ్లతో కూడిన ఒక వినతి పత్రాన్ని ఎమ్మార్వో కి సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థి, ప్రజా సంఘాల నాయకులు నారాయణ,ఖాజా, కృష్ణ,సురేంద్ర, ఉదయ్,శేఖర్, రఘునాథ్,నల్లారెడ్డి,నాగరాజు, రాజీవ్, శాంతయ్య, ఈరన్న,రాజు తదితరులు పాల్గొన్నారు.

# సభ్యత్వ నమోదులో అవనిగడ్డను మొదటి స్థానంలో నిలపాలి



**అవనిగడ్డ,జూలై 18 (వార్తాప్రభ) :** జనసేన పార్టీ సభ్యత్వ నమోదులో అవనిగడ్డ నియోజకవర్గాన్ని మొదటి స్థానంలో నిలపాలని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. గురు వారం అవనిగడ్డలోని ఎమ్మెల్యే కార్యాలయంలో జనసేన పార్టీ సభ్యత్వ నమోదు క్రియాశీలక వాలంటీర్లకు శిక్షణ, పార్టీ చేపట్టిన సభ్యత్వ నమోదు ప్రారంభ కార్యక్రమాన్ని నిర్వహించారు. సభ్యత్వ నమోదులో ముందుగా ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ తొలి సభ్యత్వాన్ని క్రియాశీలక వాలంటీర్ బచ్చు కృష్ణకుమారి ద్వారా పొందారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో అవనిగడ్డ నియోజకవర్గంలో ఆరు వేల మంది సభ్యులను చేర్చిన క్రియాశీలక వాలంటీర్లు ఈసారి అంతకుమించి రెట్టింపు స్థాయిలో సభ్యత్వాలు నమోదు చేయాలని సూచించారు. ఎన్నికల ముందు వరకు పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు .ఎన్నికల ముందు పార్టీలో చేరిన సర్పంచులు, ఎంపీటీసీలకు కూడా ప్రాధాన్యత ఇచ్చి వారి సహకారం కూడా తీసుకొని గ్రామాల్లో జనసేన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాలను వేగవంతంగా నిర్వహించాలన్నారు. గ్రామాల్లో అధిక సంఖ్యలో నమోదయ్యే జనసేన పార్టీ సభ్యత్వాల ద్వారా ఆయా గ్రామాల్లో వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్, ఎంపీటీసీ స్థానాల్లో పోటీ చేసేందుకు కూటమిలో జనసేన ప్రాధాన్యత పొందే దిశగా కృషి చేయాలని బుద్ధప్రసాద్ సూచించారు. జనసేన పార్టీ తెల్ల కాగితంలాంటిదని, జనసైనికులు తెల్ల కాగితం వంటి వారని, ఎలాంటి మరకలు అంటించుకోవద్దని హితవు పలికారు. జనసేన పార్టీ శ్రేణులు ప్రతి ఒక్కరూ అధినేత పవన్ కళ్యాణ్ చెప్పే ప్రతి మాటను ఆచరించాలని బుద్ధప్రసాద్ సూచించారు గత ఐదేళ్లలో వైసీపీలో సాగిన అవినీతి అక్రమాలపై పోరాటం చేసిన జనసైనికులు అదే స్ఫూర్తితో పని చేయాలన్నారు. గ్రామాల్లో ఎక్కడా అవినీతి అక్రమాలు జరగకుండా చూడాలని కోరారు. ఈ ఎన్నికల్లో ప్రజలు చూపిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ ప్రజలకు న్యాయం చేసేలా కలిసి పని చేద్దామని పిలుపునిచ్చారు. త్యాగం తప్ప స్వార్థం ఎరుగని తమ అధినేత పవన్ కళ్యాణ్ ఈ ఎన్నికల్లో పోటీ చేస్తున్న 21 సీట్లలో గెలుపు సాధించి దేశంలోనే సరికొత్త రికార్డు నెలకొల్పారన్నారు. జనసైనికులమని చెప్పుకునే స్థాయిలో ప్రతి ఒక్కరు గర్వపడేలా పనిచేయాలని సూచించారు. జనసేన పార్టీ అధినేత పార్టీ శ్రేణులకు, పార్టీ కోసం కష్టపడి పనిచేసే నాయకులు, కార్యకర్తలకు ఎల్లవేళలా అండదండగా ఉంటారని తెలిపారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా వేలాదిమంది రైతులు, కౌలు రైతులకు జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ తన సొంత డబ్బును వెచ్చించి వారికి ఆర్థిక సహాయాలు అందించారని తెలిపారు. జనసేన సభ్యత్వం కార్యక్రమం ద్వారా అవనిగడ్డ నియోజకవర్గంలో ఇప్పటికే ఐదుగురికి ఐదు లక్షల చొప్పున ఆర్థిక సహాయము, ఒక క్షతగాత్రునికి 50వేలు సహాయాన్ని పవన్ కళ్యాణ్ అందించారన్నారు. సభ్యత్వ నమోదు కార్యక్రమం ద్వారా పార్టీని నమ్ముకుని పనిచేస్తున్న ప్రతి ఒక్క కార్యకర్తకు భరోసా ఇచ్చేలా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని క్రియాశీలక వాలంటీర్లు తమపై ఉన్న గురుతర బాధ్యతగా భావించి విజయవంతంగా నిర్వహించాలని బుద్ధప్రసాద్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గతంలో అత్యధిక సభ్యత్వాలు చేసిన క్రియాశీలక వాలంటీర్లను బుద్ధప్రసాద్ ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో జనసేన పార్టీ ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాల్ రావు తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ ఇస్మార్ట్, పుష్ప2లో ఏది హిట్ అవుతుందంటే?



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కథానాయకుడిగా సుకుమార్ దర్శకత్వంలో షూటింగ్ జరుపుకుంటున్న పుష్ప2 సినిమాపై అంచనాలు దేశవ్యాప్తంగా భారీగా ఉన్నాయి. పుష్ప మొదటి భాగం తెలుగుకన్నా హిందీలోనే ఎక్కువగా విజయం సాధించడంతో రెండో భాగాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్నారు. మైత్రీ మూవీస్ పతాకంపై రూపుదిద్దుకుంటున్న ఈ సినిమాకు బడ్జెట్ రూ.400 కోట్లు అయినట్లుగా తెలుస్తోంది. ఆగస్టు 15నే ఈ సినిమా విడుదల కావాల్సి ఉన్నప్పటికీ బన్నీకి, పవన్ కల్యాణ్ అభిమానులకు గొడవ జరుగుతుండటంతో డిసెంబరు ఆరోతేదీకి వాయిదా వేశారు. డబుల్ ఇస్మార్ట్ కు కలిసి రాబోతున్న ఆగస్టు 15 ఈలోగా ఐటం సాంగ్ ను తీయడంతోపాటు మరికొన్ని సన్నివేశాలను సుకుమార్ రీషూట్ చేస్తున్నారు. ఇందులో నటిస్తున్న ఫాహద్ ఫజిల్ కు స్కిన్ ఎలర్జీ రావడంతో ప్రస్తుతం షూటింగ్ జరుపుకోవడం లేదు. ఈ సమయంలో దర్శకుడు సుకుమార్ అమెరికా వెళ్లిపోయారు. ఇటువంటి పరిస్థితుల మధ్య ఈ సినిమా ముందుగా విడుదల కావాల్సిన ఆగస్టు 15పై ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని నటిస్తున్న డబుల్ ఇస్మార్ట్ కర్చీఫ్ వేసింది. వచ్చే నెల 15న విడుదల కాబోతోంది. వరుసగా నాలుగు రోజులు సెలవులు ఉండటం కూడా ఈ సినిమాకు కలిసిరాబోతోంది. దీనికి దర్శకుడు పూరీ జగన్నాథ్. రామ్ ను పూర్తి మాస్ హీరోగా చూపించిన ఇస్మార్ట్ శంకర్ ఘనవిజయం సాధించడంతో రెండో భాగంగా వస్తున్న డబుల్ ఇస్మార్ట్ పై కూడా అంచనాలు భారీగా ఉన్నాయి. యూట్యూబ్ ట్రెండింగ్ లో డబుల్ ఇస్మార్ట్ పాట ఈ సినిమాలోని రెండు పాటలు యూట్యూబ్ లో ట్రెండింగ్ లో నిలిచాయి. 'మార్ ముంత చోడ్ చింత'పాట యూట్యూబ్ లో కొద్దిరోజుల నుంచి నెంబర్ వన్ స్థానంలో నిలుస్తోంది. టాప్ ట్రెండింగ్ లో ఈ పాట ఉంది. లైగర్ భారీ పరాజయం పొందడంతో హీరోలెవరూ పూరీతో చేయడానికి ముందుకు రాలేదు. దీంతో ఆయన మరోసారి రామ్ నే నమ్ముకున్నాడు. ఈ సినిమా బాగా వచ్చిందనే టాక్ ఫిల్మ్ నగర్ లో ఉంది. పూరీ జగన్నాథ్ తన కసినంతా ఈ సినిమాపై పెట్టారు. ఎంతవరకు విజయం సాధిస్తారో చూడాలి. అదే సమయానికి పుష్ప2 నుంచి విడులైన పాట మాత్రం ఆకట్టుకోలేకపోయింది. సజావుగా షూటింగ్ సాగని పుష్ప2 ఈ సినిమా షూటింగ్ సజావుగా సాగడంలేదు. త్వరగా విడుదల చేయాలనే విషయంలో బన్నీకి, సుకుమార్ కు చిన్న చిన్న గొడవలు జరుగుతున్నాయని తెలుస్తోంది. దీంతో నిర్మాతలు కూడా తాము ఎంతైతే బడ్జెట్ పెడతామని చెప్పారో అంతకుమించి రూపాయి కూడాపెట్టేది లేదని, ఉన్నదాంట్లోనే షూటింగ్ చేయాలనే షరతు పెట్టినట్లు వార్తలు వస్తున్నాయి. అంచనాలు ఎక్కువగా ఉన్నవేళ వాటిని పుష్ప2 అందుకుంటుందా? అంటే సినీ విశ్లేషకులు కూడా ఏమీ చెప్పలేకపోతున్నారు. సినిమా ఫైనల్ ఔట్ పుట్ వచ్చిన తర్వాతే ఒక స్పష్టతకు రానున్నారు. ప్రస్తుతానికి వచ్చేనెల 15న విడుదల కాబోతున్న డబుల్ ఇస్మార్ట్ పై మంచి అంచనాలే ఉన్నాయి. వాటిని అందుకుంటుందా? లేదా? అనేది అతి త్వరలోనే తేలిపోనుంది.

వార్తాప్రభ సినిమా..

# పవన్ కల్యాణ్ - శంకర్ దర్శకత్వంలో మిస్సయిన బ్లాక్‌బస్టర్



పవర్ స్టార్ పవన్ కల్యాణ్ ఎట్టకేలకు 'పవర్' సాధించారు. పిఠాపురం నుంచి 70వేల పైచిలుకు మెజారిటీతో ఘనవిజయం సాధించి అసెంబ్లీలోకి అడుగుపెట్టారు. అంతేకాదు.. తనతోపాటు పోటీచేసిన మరో 20 మంది అభ్యర్థులను కూడా గెలిపించుకున్నారు. పోటీచేసిన మొత్తం 21 నియోజకవర్గాల్లోను ఆ పార్టీ అభ్యర్థులు ఘనవిజయం సాధించడమేకాదు.. దేశం మొత్తం తమ వైపు చూసేలా చేసుకున్నారు. ప్రజలకు సేవచేయాలని పరితపించే పవన్ కల్యాణ్ ఎట్టకేలకు తన కోరికను నెరవేర్చుకోవడమేకాదు.. ఉప ముఖ్యమంత్రిగా ఆ దిశలోనే పయనిస్తున్నారు. ఆచరించి చూపితే చాలు సినిమాల్లో పవర్ స్టార్ గా అభిమానులు ముద్దుగా పిలుచుకుంటారు. సినిమాలు చేస్తూ బిజీగా ఉన్న సమయంలో దక్షిణాదిలో అగ్ర దర్శకుడిగా పేరు తెచ్చుకున్న శంకర్ సినిమాలో చేసే అవకాశం వచ్చిందికానీ వీరిద్దరి కాంబినేషన్ లో చిత్రం కార్యరూపం దాల్చలేదు. శంకర్ అన్నాహజారే స్ఫూర్తితో నిజాయితీ కలిగిన, అవినీతిని నిర్మూలించే వ్యక్తి కథను తయారుచేసుకొని పవన్ కల్యాణ్ తో చేస్తే బాగుంటుందని భావించారు. అయితే ఆ సినిమా చేయడానికి పవన్ నిరాకరించారు. వాస్తవానికి నిజాయితీగా ఉండాలని, అవినీతిని నిర్మూలించాలి అనే విషయాన్ని తాను సినిమాల్లో చెప్పడంకన్నా నిజ జీవితంలో ఆచరించి చూపడానికే పవన్ ఆసక్తి చూపించేవారు. నిజ జీవితంలో పోరాడితే చాలు నిజజీవితంలో తాను అవినీతి, అక్రమాలమీదే పోరాడుతున్నాను కాబట్టి దీన్ని ప్రత్యేకంగా సినిమాలద్వారా చెప్పడం అనవసరమని ఆయన భావించారు.

# జనసేన సభ్యత్వ నమోదు జయప్రదం చేయాలి



**గుడివాడ,జూలై 18 (వార్తాప్రభ) :** జనసేన పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ఆదేశాలు మేరకు జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వాలు గురువారం ఉదయం స్థానిక జనసేన పార్టీ కార్యాలయం నందు ప్రారంభ కార్యక్రమం గుడివాడ నియోజకవర్గం జనసేన ఇంచార్జి బూరగడ్డ శ్రీకాంత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా బూరగడ్డ శ్రీకాంత్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం జూలై 18 నుండి జులై 28 వరకు జరుగుతుందని పార్టీ కార్యకర్తలు అందరూ కూడా తమ సభ్యత్వాలు రెన్యువల్ చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ బీమా ద్వారా యాక్సిడెంట్ అయ్యి హాస్పిటల్ అయితే 50 వేల రూపాయలు రిస్క్ అయితే ఐదు లక్షలు వరకు వర్తిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో పార్టీ నాయకులు మజ్జి శ్రీనివాసరావు, వేమూరి త్రినాథ్, సాయి న రాజేష్, సుంకర వెంకట్, వైయస్సార్, భాను, సాయి పవన్, వెంక టేష్, రాజా అజయ్, సుమంత్, పవన్, నాని, నరసయ్య, విశ్వేశ్వరరావు వీర మహిళలు కళ్యాణి, రమ్య, దుర్గ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాదులు దుక్కిపాటి, శివాప్రసాద్‌లను సత్కరించిన బార్ అసోసియేషన్ సభ్యులు



**గుడివాడ,జూలై 18 (వార్తాప్రభ) :** బార్ అసోసియేషన్ సభ్యులు న్యాయవాది, పాత్రికేయుడు డాక్టర్ దుక్కిపాటి రాధాకృష్ణమూర్తికి గ్లోబల్ ఫౌండేషన్చే జాతీయస్థాయిలో బంగారు నంది అవార్డు వచ్చిన సందర్భంగా, లీగల్ బార్ అసోసియేసన్ సభ్యుడు గుడివాడ శివప్రసాద్ లడఖ్లో ఎతైన ప్రదేశం వద్దకు బైక్పై వెళ్ళినందుకు గురువారం బార్ అసోసియేసన్ సభ్యులు మహ్మద్ రఫీ, చోరగుడి కుటుంబరావు, సిహెచ్ సూర్యారావు, ఎం.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గుడివాడ న్యాయవాది దుక్కిపాటి రాధాకృష్ణమూర్తి గ్లోబల్ ఫౌండేషన్ వారిచే జాతీయ స్థాయిలో బంగారు నంది అవార్డు గెలుచుకోవడం అభినందనీయమన్నారు. అలాగే గుడివాడ శివప్రసాద్, లీగల్ బార్ అసోసియేషన్ తరుపున ఎత్తు అయిన ప్రదేశం లడఖ్కు వెళ్ళడం చాలా గొప్ప విషయమన్నారు. అక్కడ ఎంతో చాకచాక్యం గా వ్యవహరించి తిరిగి రావడం ఒక సాహసమన్నారు. అనంతరం న్యాయవాదులు రాధాకృష్ణమూర్తి, శివప్రసాద్ లను ఘనంగా సత్కరించారు.

# విజయ సాయి రెడ్డి వ్యాఖ్యలు అనుచితం

● తీవ్రంగా ఖండించిన ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్

**విజయవాడ, జూలై 18 (వార్తాప్రభ) :** రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి వివిధ ఛానళ్లు, పత్రికల్లో పని చేస్తున్న జర్నలిస్టుల పట్ల అనుచితంగా వ్యాఖ్యలు చేయడాన్ని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్, ఆంధ్రప్రదేశ్ బ్రాడ్కాస్ట్ జర్నలిస్ట్ అసోసియే షన్లు తీవ్రంగా ఖండించాయి. పెద్దల సభలో సభ్యులుగా ఉండి ఒక కమిటీకి చైర్మన్ గా వ్యవహరిస్తూ ఒక ప్రాంతీయ రాజకీయ పార్టీకి ప్రధాన కార్యదర్శిగా ఉన్న వ్యక్తి వ్యక్తిగత దూ షణలకు పాల్పడడం, కించపరిచే వ్యాఖ్యలు చేయడం, మీడియాలో పనిచేసే వ్యక్తుల పట్ల చులకన భావం తో కూడిన వ్యాఖ్యలను చేయ డం విచార కరమన్నారు. రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి జర్నలిస్టుల పట్ల చేసిన వ్యా ఖ్యలపై తగిన చర్య తీసుకోవాలని కోరుతూ ఫెడరేషన్ రాజ్యసభ చైర్మన్ కు లేఖ పంపిస్తో ందని పేర్కొన్నారు. మహిళలకు సంబంధిం చిన అంశాలు, వ్యక్తిగత ప్రతిష్టకు సంబంధి ంచిన అంశాలు ప్రస్తావించే సందర్భంలో మీడియా సంయమనంతో వ్యవహరించాలని, వృత్తి విలువలకు భంగం కలిగించని రీతిలో వ్యవహరించాలని విజ్ఞప్తి చేస్తున్నట్లు ఏపీడ బ్ల్యూజేఎఫ్ అధ్యక్షులు ఎస్ వెంకట్రావు, ప్రధాన కార్యదర్శి జి ఆంజనేయులు, ఏ . పి.బి.జె.ఏ కన్వీనర్లు వి శ్రీనివాసరావు, కే మునిరాజు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# పాములపల్లి రోడ్డుతో వాహనదారుల ఇక్కట్లు..



**గిద్దలూరు, జూలై 18 (వార్తాప్రభ) :** ప్రకాశం జిల్లా, గిద్దలూరు నగర పంచాయతీ పరిధిలోని పాములపల్లి రోడ్డుతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వాహనదారులు తెలిపారు. సరైన రోడ్డు వసతి లేకపోవడం వల్ల కొద్దిగా పాటి వర్షాలకే ఈ రోడ్డు బురదమయంగా మారిపోతుందని వాహనదారులు ఆందోళన వ్యక్తం చేశారు.ఈ రోడ్డులో ప్రయాణించేందుకు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే సంబంధిత అధికారులు,ప్రజాప్రతినిధులు స్పందించి రోడ్డుకు శాశ్వత పరిష్కారం చూపించాలని ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు.



గురువారం శ్రీకృష్ణ యాదవ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు పుట్టి హరి కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో గుంటక శ్రీకాంత్ శ్రీమతి కళ్యాణి దంపతుల కుమార్తె చి : కాశ్వీ 4వ పుట్టినరోజు సందర్భంగా స్థానిక బైపాస్ రోడ్ లోని మమతా వృద్ధాశ్రమం లోని వృద్ధులకు దుప్పట్లు మరియు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలుగుదేశం సీనియర్ నాయకులు గుడివాడ మాజీ మున్సిపల్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు విచ్చేసి కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త కృష్ణ ప్రసాద్ (కె.పి.), మాజీ కౌన్సిలర్ వసంతవాడ పెద దుర్గారావు, నవభారత్ ఖాదీ స్టోర్స్ అధినేత సయ్యద్ గఫార్, బొగ్గరపు తిరుపతయ్య, గుంటక శ్రీకాంత్, గుంటక కళ్యాణి, కుంభం నాగమణి, కంతేటి హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

**-గుడివాడ,జూలై 18 (వార్తాప్రభ) :**

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188